


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

నేను రైతు బిడ్డను. వ్యవసాయం తెలిసిన మనిషిని. రైతుల కష్టాలు నేరుగా చూసిన వాడిని. మీకేం చేయాలో తెలిసిన వాడిని. మా తండ్రి రైతు అయినందుకు నిజంగా గర్వపడుతున్నాను. ఆయన బాగా చదివించాడు కాబట్టే ఉన్నత స్థానానికి రాగలిగాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# వైసీపీ రాజకీయక్రీడలో సమిధలవుతున్న దళితులు



**దళిత ద్రోహం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబుపై దాడి పన్నాగం**
**లోకేష్ పైనా అదే తరహాలో కుటిలయత్నాలు**
**టిడిపి హయాంలోనే దళితుల ఆత్మగౌరవం పెంపు, సాధికారత**
**జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులకనుగుణంగా 18 జీవోలు విడుదల చేసిన ఘనత చంద్రబాబుదే**
**వైసీపీ హయాంలో పథకాల రద్దు, దళితులపై దమనకాండ**

తెలుగుదేశం పార్టీ అధినేత చందబాబు నాయుడును దళిత ద్రోహిగా చిత్రీకరించేందుకే అధికార పార్టీ పథకం ప్రకారం దాడికి పాల్పడినట్టు అవగతం అవుతోంది. ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంగా వున్న యర్రగొండపాలెం లో దాడికి పాల్పడటం వ్యూహాత్మకమేనని భావిస్తున్నారు. జెడ్ ప్లస్ కేటగిరీ లో వున్న చంద్రబాబుపై రాళ్ళదాడికి పాల్పడిన పక్షంలో ఆయనకు రక్షణగా వున్న ఎన్ ఎస్ జి కమాండోలు కాల్పులు జరిపే అవకాశముందని అంచనావేసి ఈ విధమైన పన్నినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. అయితే ఎన్ ఎస్ జీ కమాండో లు సంయమనంతో వ్యవహరించటంతో అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎవరు దళితద్రోహి అన్న చర్చకు ఆస్కారం ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు దళితుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు దోహదపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆ పథకాలకు తిలోదకాలు ఇవ్వటమేగాక దళితులపై దమనకాండ చోటుచేసుకున్నది. వీటన్నింటినీ పక్కదోవ పట్టించేందుకే చంద్రబాబుపై దాడికి పాల్పడుతున్నట్లు అవగతం అవుతోంది.

**టిడిపి హయాంలోనే దళిత అభ్యున్నతి**

టిడిపి ప్రభుత్వ హయాంలో తొలుత ఎన్టీఆర్, తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రులుగా దళిత సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేశారు. ఎన్టీఆర్ తన తొలి కేబినెట్ లోనే దళితులకు సముచిత స్థానం కల్పించారు. అనంతరం చంద్రబాబు జీఎంసి బాలయోగి, ప్రతిభా భారతి వంటివారికి చట్టసభలలో అత్యున్నత స్థానం కల్పించటం ద్వారా ఆ వర్గాల గౌరవాన్ని ఇనుమడింపచేశారు. ఎన్టీఆర్ కన్వీనర్ గా వున్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం హయాంలోనే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు భారతరత్న వచ్చింది. చంద్రబాబు హయాంలో కాకి మాధవరావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆ పదవి పొందిన తొలి దళిత వ్యక్తిగా మాధవరావు గుర్తింపు పొందారు. డాక్టర్ కె ఆర్ నారాయణన్ ను రాష్ట్రపతిగా ప్రతిపాదించారు. అంతరానితనం నిర్మూలనకోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ ను 2001 లో ఏర్పాటు చేసిన చంద్రబాబు, దాని సిఫార్సుల ఆధారంగా 18 జీవో లను విడుదల చేశారు. అంతరానితనం, దళితులపై అత్యాచారాల నిరోధం, అత్యాచారాలు జరిగే అవకాశం వున్న ప్రాంతాలలో జిల్లా

1లో



నేడు యువగళం 78వ రోజు



చంద్రబాబు దళిత బాంధవుడు.. జగన్ దళిత ద్రోహి: వర్ల 10లో



మంత్రే దాడులకు తెగిస్తే శాంతి భద్రతలకు దిక్కెవరు?: కాల్వ 11లో

# ఈ 'దమ్ము' ఎవరి కోసం?

**బరితెగించిన అధికార పార్టీ నాయకులు**
**నడిరోడ్డుపై చొక్క విప్పి సవాల్ చేసిన మంత్రి**
**సభ్యసమాజానికి సిగ్గుచేటుగా యర్రగొండపాలెం ఘటన**
**చంద్రబాబు, లోకేష్ ల సవాళ్ల కు జవాబు చెప్పలేని స్థితిలో వైసీపీ నాయకులు**
**అభివృద్ధిని చూపుతూ ఇదే మా దమ్ము అంటున్న టిడిపి**

రాష్ట్ర రాజకీయాలలో మరో కొత్తపదం చేరింది. ఇప్పటివరకు అభివృద్ధి, సంక్షేమం, అవినీతి, అరాచకం, దౌర్జన్యం వంటి పదాలు మాత్రమే వినిపించేవి. ఇటీవలి కాలంలో తరచూ వినిపిస్తున్న మాట ' దమ్ము '. సాధారణంగా వీధి రౌడీలు, గూండాలు లేదా తెలిసీ తెలియని యుక్త వయసులో కొందరు యువకులు ఈ






తరహా పదాలు వినియోగిస్తుంటారు. అయితే ప్రస్తుతం సాక్షాత్తు ప్రభుత్వం లో వున్న బాధ్యులు నోటి నుంచే ' దమ్ము ' అనే పదం తరచూ వెలువడుతుంది. దీంతో అసలు ఈ సమాజం ఎటు పోతోంది అన్న మీమాంస సామాన్యునిలో తలెత్తుతోంది. రాజకీయాలలో హుందాతనం, సంయమనం ఎంతో అవసరం. అధికారంలో ఉన్నవారిపై ఆ బాధ్యత మరింత ఎక్కువగా వుంటుంది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా యర్రగొండపాలెంలో జరిగిన సంఘటన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు తెలిపే హక్కు ఎవరికైనా వుంటుంది. అయితే నడిరోడ్డుపై సాక్షాత్తు ఒక మంత్రి చొక్కా విప్పి సవాల్ చేయటం దేనికి సంకేతం? అసలు ఎందుకు అలా చేశారన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. చంద్రబాబు పర్యటన నిలువరించటమే లక్ష్యమా? గతకొంతకాలంగా ఆ మంత్రి అభద్రతాభావం తో వున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధినేత ప్రాపకం కోసం అలా చేశారా? అని భావించాల్సి వస్తుంది. ఏదేమైనా సాక్షాత్తు ఒక మంత్రి రోడ్డుపై చొక్కా విప్పి సవాల్ చేయటం, అందులోనూ సుదీర్ఘ రాజకీయ అనుభవం వున్న ప్రధాన ప్రతిపక్ష నేత పై సవాల్ చేయటం వెగటు పుట్టిస్తోంది. అంతేగాక అధికార పార్టీలో రోజురోజుకు ప్రబలుతున్న అసహనానికి ప్రతీకగా నిలిచింది. మంత్రే చొక్కా విప్పి సవాల్ చేయటంతో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయి రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు భద్రతా దళం లోని ఒక అధికారికి

2లో










## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం
1004.8 కి.మీ.
78వ రోజు (23-4-2023)
యువగళం వివరాలు:
ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం
(కర్నూలు జిల్లా):
7.00 : కడితోట క్రాస్ క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
8.30 : గనేకల్ క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
9.40 : బాలిమంచి క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
9.55 : పొందవగల్ క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
10.50 : భల్లేకల్ క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
11.00 : కుప్పగల్ క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
12.05 : కుప్పగల్ శివార్లలో బీసి సామాజికవర్గీయులతో భేటీ.
1.05 : కుప్పగల్ శివార్లలో భోజన విరామం.
సాయంత్రం
4.00 : కుప్పగల్ శివార్ల నుంచి పాదయాత్ర కొనసాగింపు.
5.00 : పెద్దతుంబలంలో స్థానికులతో సమావేశం.
6.40 : తుంబలం క్రాస్ వద్ద విడిది కేంద్రంలో బస.

# ఈ 'దమ్ము' ఎవరి కోసం?

(మొదటిపేజీ తరువాయి)
రాయితగిలి గాయం అయింది. జెడ్ ప్లస్ కేటగిరీ లో ఉన్న చంద్రబాబు దుర్భాషలు ఎన్ ఎస్ జి కమెండో కు రక్తం కారేలా నిలిచారు. తమ అధినేతకి గాయం అయిన నేపథ్యంలో వారికున్న అధికారాలను వినియోగించి ఏదైనా నిర్ణయం తీసుకోకపోతే పరిస్థితి చేయి దాటిపోయేది. భద్రతా సిబ్బంది ఎంతో సంయమనంతో వ్యవహరించడం ఎంతైనా అభినందనీయం. అసలు నాయకులు చూపే 'దమ్ము' ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది? అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఇదీ మా నాయకుడి దమ్ము అని చెప్పుకున్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకులు తమ దమ్ము ను ప్రదర్శించవచ్చు. రాష్ట్రానికి ఎంతో అవసరమైన ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం, విభజన హామీలు అమలు, మౌలిక సదుపాయాల కల్పన, శాంతిభద్రతల పరిరక్షణ వంటి వాటిలో అధికార పార్టీ నాయకులు 'దమ్ము' చూపితే ప్రజలు సైతం హర్షిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి సందర్భాన్ని ఊహించడం అత్యాశే అవుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు తన హయాంలో లో చేపట్టిన కార్యక్రమాలను చూపుతూ 'ఇదీ మా దమ్ము' అని ప్రజాక్షేత్రంలో బాహాటంగా ప్రదర్శిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ముందు సెల్ఫీ లు దిగుతూ సవాల్ విసురుతున్నారు. దమ్ముంటే మీరు కూడా ఇలా ఒక సెల్ఫీ దిగాలంటూ విసిరిన సవాళ్లకు ఈనాటి వరకు అధికార పార్టీ వైపు నుండి జవాబు లేదు. అంతేగాక వెయ్యి కిలోమీటర్ల దూరం పాదయాత్ర పూర్తి చేసుకున్న ప్రతిసారి ఒక విన్నూత్నమైన హామీ ఇస్తున్నారు. తాను ఇచ్చిన హామీ కి గుర్తుగా ఆ ప్రాంతంలో శిలాఫలకం వేస్తున్నారు. చాన్నాళ్లకి ఆ విధంగా చేయాలంటే ఎంతో దమ్ము ఉండాలి. ఒక వైపు చంద్రబాబు, మరోవైపు లోకేష్ లు వారి లోని 'దమ్ము' ను ఈ తరహాలో ఆవిష్కరిస్తున్నారు. ఆ సవాళ్లకు జవాబు చెప్పలేక అధికార పార్టీ నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారు. అర్ధంపర్ధం లేని వాదనకు, అసభ్య పదజాలాలతో ఎదురు దాడులకు దిగుతూ వారిలోని అసహనాన్ని బహిర్గతం చేసుకుంటున్నారు.

## మంత్రి సురేష్‌కు మతి భ్రమించింది: ఎం. ఎస్ రాజు



మంత్రి ఆదిమూలపు సురేష్ కి మతి భ్రమించింది. జగన్ దగ్గర మార్కులు కొట్టేయడానికి చంద్రబాబు ని అడ్డుకునే ప్రయత్నం చేసారు. మంత్రి సురేష్ నిజంగా దళితుడు అయితే అన్న పరిశీలన చేయకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. జగన్ సీఎం అయ్యాక, డాక్టర్ సుధాకర్ దారుణంగా చనిపోయారు. ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేస్తే కనీసం పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. వాటిని ప్రశ్నించ లేని దళిత ద్రోహి.దళిత దర్శన్న మంత్రి సురేష్ పులివెందులలో దళిత మహిళను అత్యాచారం చేసి హత్య చేస్తే కడప ఇంచార్జ్ గా ఉన్న సురేష్ కనీసం నోరు మెదపలేదు ఇదే కడప లో డిడి అచ్చెన్న కిడ్నాప్ తర్వాత హత్యకు గురైతే నేటికీ చర్యలు లేవు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగినా నోరు మెదపని దళిత ద్రోహి సురేష్ జగన్ దళితులకు ఏం కోశారు..అంబేద్కర్ పేరు పెట్టకుండా తన పేరు విదేశీ విద్యకు పెట్టుకుంటున్నారు అని నారా లోకేష్ మాట్లాడారు. స్పష్టంగా వీడియో ఉంది. వైసీపీ .సోషల్ మీడియా దానిని వక్రీకరించి, దళితులను రెచ్చగొట్టాలని చూసింది. కానీ ఈ విషయం దళితులకు స్పష్టంగా అర్థం అయ్యింది.మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపాలని నారా లోకేష్ గారు భారతి రెడ్డికి సవాల్ విసిరారు. ఆ సవాల్ ను స్వీకరించలేదు కదా ఆధారాలు చూపలేక పోయారు. వైసీపీ లో దళిత ముఖ్య నేతలు ఎవరున్నారో వారికి నేను సవాల్ చేస్తున్నా..మీరు దమ్ముంటే రాష్ట్రంలో దళితులకు టీడీపీ ఏమి చేసిందో, వైసీపీ ఏమి చేసిందో బహిరంగ చర్చకు రావాలి. దళిత దర్శన్న ఆదిమూలపు సురేష్ కి ఈ రోజు దళితులు గుర్తు వచ్చారా అని ప్రశ్నించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రతిపక్ష నాయకుల పై దాడులు, అసెంబ్లీలో శాసనసభ్యులపై దాడులు చేయిస్తూ సునకానందం పొందుతున్న దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఇలాంటి దుర్మార్గపు పాలన మనకు ఎంత వరకు అవసరం.

- గన్ని వీరాంజనేయులు,ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు



# చర్యలు దళిత జాతికి అవమానం : కెఎస్ జవహర్



యర్రగొండపాలెంలో చంద్రబాబు పర్యటనలో జరిగిన రాళ్లదాడి తాడేపల్లి ప్యాలెస్ పథకంలో భాగంగా జరిగిందేనని. ఎస్.ఎస్.జీ కమాండోల రక్షణలో ఉన్న చంద్రబాబుపై దాడిచేయించేందుకు ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన గూండాలకు రక్షణగా. ముందు దళితుల్ని పెట్టడమనేది కూడా కుట్రలో భాగంగా జరిగిందేనని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి కే.ఎస్.జవహర్ అభిప్రాయపడ్డారు. తన నివాసం నుంచి ఆయన శనివారం జూమ్ ద్వారా విలేకరులతో మాట్లాడారు. "చంద్రబాబునాయుడిపై దాడిచేసి, ఏదోఒక ఘోరం జరిగితే, ఆనేరాన్ని ఆయనకు అంటగట్టి. ఆయన్ని దళితద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. యర్రగొండపాలెంలో ప్రతి పక్షనేతపై దాడి జరుగుతుంటే పోలీసులు ఉద్దేశపూర్వకంగానే స్పందించలేదు. వారితీరు ముమ్మాటికీ దుర్మార్గమనే చెప్పాలి. దళితుల్ని ముందుపెట్టి, కిరాయిమూకలతో చంద్రబాబుపై రాళ్లేయించారు. అప్పుడు ప్రతిపక్షనేతను కాపాడటానికి ఎన్.ఎస్.జీ కమాండోలు కాల్పులు జరిపితే దళితులే బలవుతారనే దుర్మార్గపుకుట్రకు జగన్ పథకరచన చేశాడు. అమాయక దళితుల్ని బలి చేయాలనుకున్న జగన్ కుట్రలో సురేశ్ పావుగా మారడం దళిత జాతికే సిగ్గు చేటన్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మంత్రిసురేశ్ ఏ1గా ఉంటే. అతనిభార్య ఏ2గా ఉంది. ఆ కేసుని చూపి భయపెట్టి. జగన్ నిన్న సురేశ్ తో అర్ధనగ్నప్రదర్శనలు చేయించాడు. బట్టలు లేకుండా నడివీధుల్లో తిరిగిన సురేశ్, తనచర్యతో దళితుల ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేశాడు. మంత్రి ఆదిమూలపు సురేశ్ చివరకు అర్ధనగ్నప్రదర్శనలు చేసేస్థాయికి దిగజారాడు. సురేశ్ తండ్రి గుర్రాలపై తిరిగి, దళితుల ఆత్మగౌరవం కోసం పనిచేస్తే, ఇప్పుడు మంత్రిగా ఉండికూడా సురేశ్ గుడ్డలువిప్పి అర్ధనగ్నప్రదర్శనలు ఇవ్వడంసిగ్గుచేటు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సురేశ్ ఏ1గా, అతనిభార్య ఏ2గా ఉన్నకేసుని చూపింది. జగన్ మంత్రిని భయపెట్టి, నిన్న తనపని చేయించు కున్నాడు. జగన్‌కు భయపడే మంత్రి అర్ధనగ్నప్రదర్శనలు చేశాడు. సురేశ్ తో చొక్కాలు విప్పించిన జగన్, చంద్రబాబు పులివెందుల వెళ్లినప్పుడు తానెందుకు ఆపనిచేయలేదో చెప్పాల న్నారు. చంద్రబాబు ఏ నియోజకవర్గంలో తిరిగినా అక్కడున్న జగన్ సామాజిక వర్గపు ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరూ బట్టలువిప్పి రోడ్లపైకి రాలేదు. సురేశ్ మాత్రమే అలా ఎందుకొచ్చాడో, అతనే ఆలోచించుకోవాలి. దళితుల ఆత్మ గౌరవాన్ని నడివీధుల్లో అపహాస్యం చేసిన ఘనత సురేశ్ కే దక్కింది. సురేశ్ ఎప్పుడో విప్పాల్సిన చొక్కాలు నిన్న జగన్ కోసం విప్పి, దళితుల పరువు తీశాడన్నారు. సురేశ్ చొక్కాలు విప్పడానికి కారణం జగన్ భయమా.. లేక తన ఆస్తులపైకి సీబీఐ వస్తుందన్న భయమా? సురేశ్ జగన్ కు విశ్వాసపాత్రుడు తప్ప, మాదిగలకు కాదు.

అవినీతి, అక్రమార్జన కేసుల్లో సీబీఐ విచారిస్తుందేమోనన్న భయంతో సురేశ్ చొక్కాలు విప్పాడా? లేక జగన్ భయపెడితే విప్పాడా అన్నదికూడా తేలాలి. జగన్ అధికారంలోకి రాగా నే చంద్రబాబుప్రత్యేకంగా దళితులకోసం అమలుచేసిన 28 పథకాల్ని రద్దు చేసినందుకు నిరసనగా చొక్కాలు విప్పాలనే ఆలోచన ఏనాడూ సురేశ్ కు ఎందుకురాలేదు? మాదిగబిడ్డగా ఉండి లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంత మవుతున్నాకూడా ఏనాడు నోరెత్తని సురేశ్ ను చూస్తుంటే జాలేస్తోంది. సురేశ్ కు సంపాదన దండిగా ఉంది. మంత్రిగా పనిచేశాడు.. ఇంకా ఏంచేయాలని చొక్కాలు విప్పి దళితజాతి పరువుతీశాడు? దళితులపై లోకేశ్ చేశాడని జగన్, అతనిమీడియా, అతనిప్రభుత్వంచేస్తున్న దుష్ప్రచారమంతా పచ్చి అబద్ధమే. చంద్ర బాబుగారు దళితులకోసం మలుపు, ముందడుగు వంటి గొప్ప పథకాలు అమలు చేసినప్పు డు సురేశ్ ఎక్కడో ఢిల్లీలో చదువు కుంటున్నాడు. సురేశ్ తనచర్యతో దళితులఆత్మగౌరవా న్ని తాకట్టుపెట్టాడని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. జగన్, సురేశ్ లాంటి వారుఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా చంద్ర బాబుని ఏమీచేయలేరు. సురేశ్ నిన్న జగన్మోహా న్ రెడ్డిడైరెక్షన్లో పనిచేశాడు తప్ప, దళితులకు ఏం ఒరగబెట్టిందిలేదు? సురేశ్ జగన్ కు విశ్వా సపాత్రుడుతప్ప, మాదిగలకు కాదు. తాను చేసిన బుద్ధిలేని పనితో దళితులు బాధపడ్డారని గ్రహించి, మంత్రి సురేశ్ తక్షణమే వారికి క్షమాప ణలు చెప్పాలి" అని జవహర్ డిమాండ్ చేశారు.

# దళితుల అండ తెలుగుదేశం పార్టీ

## - మంత్రి ఆదిమూలపు సురేష్ పదవి నుంచి తొలగించాలి

అప్రజాస్వామ్య బద్ధంగా జగన్ మోహన్ రెడ్డి బాటలో నడుస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్ ను హెచ్చరించిన టీడీపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పి.జోసఫ్ తంబి చంద్రబాబు ప్రజాదరణ చూసి వైసీపీలో వణుకు మొదలైంది. మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఇప్పుడు దళితుల కోసం పోరాడుతున్న మంటున్నారు మంత్రి సురేష్ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులపై ఏనాడూ స్పందించలేదని. దళితులకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని వైసీపీ నాయకులు దేనికోసం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుపై దాడులకు తెగబడ్డారని ఆయన ప్రశ్నించారు. 27 దళితుల సంక్షేమ పథకాలు తీసినందుకా, నాటి డాక్టర్ సుధాకర్ నుండి నేటి సుబ్ర హ్మణ్యం వరకు దళితుల్ని చంపినందుకా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించినందుకా, విదేశీ విద్య ను పేరు మార్చినందుకా, అని పి.జోసఫ్ తంబి సూటిగా వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. అప్రజాస్వామ్య బద్ధంగా జగన్ మోహన్ రెడ్డి బాటలో నడుస్తున్న మంత్రి ఆదిమూలపు.సురేష్ మంత్రి పదవి రాజీనామా చెయ్యాలని పి.జోసఫ్ తంబిడిమాండ్ చేశారు.

రాబోయే రోజుల్లో మీకు.మీ పార్టీకి డిపాజిట్లు కూడారావని మంత్రిని హెచ్చరించారు.

# బీసీలకు పుట్టినిల్లు టిడిపి: కోవెలమూడి నాని




బీసీలకు పుట్టినిల్లే తెలుగు దేశం పార్టీ అని టీడీపీ గుంటూరు పశ్చిమా నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు.! బీసీలకు ఆర్థికంగా, రాజకీయంగా అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఎన్టీరామారావు 20% శాతం రిజర్వేషన్లు కల్పిస్తే..? టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 34% శాతానికి పెంచారని తెలిపారు. జగన అధికారంలోకి వచ్చిన తర్వాత 24 శాతం తగ్గించారని గుర్తుచేశారు. దీంతో 16వేల మంది బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కోల్పోయారని అన్నారు. బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద కోవెలమూడి రవీంద్ర సెల్ఫీ దిగి మిగిలిపోయిన 10 శాతం పనులు కూడా ఈ ప్రభుత్వం చేయలేదని సెల్ఫీలతో కోవెలమూడి రవీంద్ర గుర్తుచేశారు. నా నియోజకవర్గ స్థాయిలో తొలుత బీసీ భవనం పూర్తి చేసి, ఆ తర్వాత డివిజన్ స్థాయిల్లో బీసీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని రవీంద్ర అన్నారు.

# రౌడీ రాజకీయానికి పరాకాష్ట: యనమల



యర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి జగన్ రెడ్డి రౌడీ రాజకీయానికి పరాకాష్ట. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాస్పందన చూసి జగన్ రెడ్డిలో ఫ్రస్టేషన్ పెరిగిపోయి ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, యనమల రామకృష్ణుడు ఆరోపించారు. యథా లీడర్ తథా క్యాడర్ అన్నట్టు జగన్ రెడ్డినే ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతకైనా బరితెగించి నీచ రాజకీయాలు చేస్తున్నారు. జగన్ రెడ్డి మెప్పు కోసం మరీ ఇంతలా దిగజారాలా? తాడేపల్లి ప్యాలెస్, ఐ ప్యాక్ చెప్పిన దానికల్లా తలూపుతున్న ఆదిమూలపు ..యావత్ దళితులకు తలవంపులు తెచ్చారుపలుగురికి మంచీ, చెడు చెప్పాల్సిన మంత్రే నడిరోడ్డుపై బట్టలూడదీసుకుని రచ్చ చేయడం దేనికి సంకేతం? మీ చదువు మీకు నేర్పింది ఇదేనా సురేష్ ? జగన్ రెడ్డి పాలనలో నాలుగేళ్లుగా దళితులపై దాడులు జరుగుతున్నా పట్టించికోని ఆదిమూలపు... అదే దళితుల హక్కుల కోసం పోరాడుతున్న చంద్రబాబుపై విషం చిమ్మడం దుర్మార్గపు చర్య అన్నారు.

# రాళ్ల దాడి ప్లాన్ జగన్ రెడ్డి, ఐ-ప్యాక్‌దే: అచ్చెన్నా



జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రశాంత్ కిశోర్ కుట్రలో భాగంగానే నిన్న ఎర్రగొండపాలెంలో చంద్రబాబుపై రాళ్ల దాడికి దిగారు. చంద్రబాబు పర్యటనలపై వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. దాడులకు పాల్పడే అవకాశం ఉందని ముందుగా తెలిసిన సమాచారం మేరకు కడప ఎస్పీకి, ప్రకాశం ఎస్పీకి, పల్నాడు జిల్లా ఎస్పీకి, డీజీపీకి లేఖ ద్వారా రాతపూర్వకంగా తెలియజేశాను. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఫోన్‌లో డీజీపీకి ఫిర్యాదు చేశారు. అయినా దాడి జరిగిందంటే అది ముమ్మాటికీ పోలీసులు, అధికార పార్టీ నేతలు కలిసి చేసిన కుట్రే.. ప్రతిపక్ష నేతకు భద్రత కల్పించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జగన్ రెడ్డి కుట్రలో భాగమే. ఎన్ఎస్‌జీ కమాండోలపై కూడా రాళ్ల దాడికి దిగి, వారిని రెచ్చగొట్టి దళితులపై కాల్పులు జరిపేలా చేసి, తద్వారా తెలుగుదేశం పార్టీపై బురద జల్లేందుకు కుట్ర చేశారు. జగన్ రెడ్డి రోడ్డెక్కితే పరదాలు కట్టి, కందకాలు తవ్వి, రోడ్లపై బారికేడ్లు పెట్టి ప్రజల్ని కూడా రోడ్డెక్కనివ్వకుండా, ప్రతిపక్ష నేతల్ని గృహ నిర్బంధాలు చేసే పోలీసులు.. రౌడీ మూకలు దాడి చేయడానికి వస్తుంటే అడ్డుకోకుండా వారికి అండగా నిలవడం వెనుక జగన్ రెడ్డి ఆదేశాలున్నాయన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

మత సామరస్యాన్ని, ఆత్మీయతను, సుహృద్భావాన్ని చాటే అపురూపమైన పండుగ రంజాన్. హిందూ, ముస్లింల మధ్య ఉన్న సోదర భావాన్ని పెంపొందించే పండుగ.

– శావల దేవదత్, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి



## జగన్ హయాంలో ముస్లింలకు దగా బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 63వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్, మస్జిద్ ఏ నూరియా మసీదు వద్ద టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి రంజాన్ పండుగ కానుకలు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతు గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2014 నుండి 2019 వరకు ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులకు స్వర్ణ యుగం రంజాన్ పండుగను అత్యంత ఘనంగా కుటుంబాలతో కలిసి జరుపుకునే విధంగా ఆరోజు నారా చంద్రబాబునాయుడు పాలనలో చూసామని.ఆనాడు మైనారిటీల కోసం మైనార్టీలకోసం విదేశీ విద్యా విధానం గాని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు గాని, మైనారిటీ పిల్లలకు చదువులకు సహాయం చేయడం కానీ, ఇవే కాకుండా మైనార్టీ ఆడపిల్లల పెళ్లిళ్లకు దులహన్ పథకం ఇవ్వటం ద్వారా ఎంతో మందికి సహాయం చేయడం జరిగినదని అలాగే ముస్లింలు పవిత్రంగా చేసుకునే రంజాన్ పండుగ వస్తే మసీదులు రిపేర్‌కి ఆర్థిక సహాయం చేయడం కానీ, ఇవే కాకుండా ముస్లింగా పుట్టిన ప్రతి ఒక్కరూ వెళ్లాలనుకునే హజ్ యాత్రకు టిడిపి ప్రభుత్వంలో కొన్ని వేల మందిని ఆ అల్లా ఆశీస్సులతో పంపించామంటేనే అది మేము మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ముస్లింలకు రాబోయే రోజుల్లో వారికి అండ గా ఉంటామని బొండా ఉమ తెలియజేశారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : దేవినేని ఉమ



ముస్లిం సోదరుల రంజాన్ ఉపవాసాలు శుక్రవారంతో ముగిశాయి .నెలవంక కనిపించినట్టు ఇమామ్‌లు ప్రకటించడంతో రంజాన్ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి...ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి ఈద్గాలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ నేతలకు మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ మత సామరస్యాన్ని, ఆత్మీయతను, సుహృద్భావాన్ని చాటే అపురూపమైన పండుగ రంజాన్, హిందూ, ముస్లింల మధ్య ఉన్న సోదర భావాన్ని పెంపొందించే పండగ. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ముస్లిం తనకున్న కొద్దిపాటి సంపాదనలో కొద్దో గొప్పో దానం చేయాలని ఖురాన్ చెబుతోంది. ముస్లిం సోదరుల ఇంట సుఖ శాంతులను నింపాలని, అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నా ఆయన అన్నారు.

## అందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు : రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట పట్టణం ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రత్యేక నమాజులో తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, ముస్లింలతో కలిసి నమాజ్ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రంజాన్ అనేది ఫిత్ర అంటే దానాల పండుగ అని ప్రతి ఒక్క ముస్లిం నెల రోజులు అల్లా నామస్మరణతో ప్రత్యేక నమాజులు చేస్తారని, ప్రతి ఒక్కరూ కూడా ఫిత్రా రూపంలో దానధర్మాలు జకాత్ పేరుతో ధర్మాలు చేసి పేద ముస్లిములను అన్ని అన్ని రకములుగా చూసుకుంటారని, అల్లాహు నమ్మిన విశ్వాసి ఎల్లప్పుడూ తృప్తి పొందుతాడని, తాము ఎప్పుడు ముస్లింలకు అండగా ఉంటామని భవిష్యత్తులో వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలిపారు.

## సత్యాలపాడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



సత్యాలపాడు గ్రామ తెదేపా నేతలతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ .ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి పాల్గొన్నారు. ఇన్చార్జి దేవదత్ మాట్లాడుతూ ఇప్పటివరకు మూడు రాజధాని లని త్వరలో వైజాగ్ రాజధాని అని అక్కడే కాపురం పెడతానని అంధ్ర రాష్ట్రంలో ప్రాంతీయ చిచ్చుపెట్టాడని, దీనిని గమనిస్తుంటే డైవర్షన్ పాలిటిక్స్‌లో సిద్ధహస్తుడైన సైకో జగన్ నాలుగు సంవత్సరాల పాటు మీరు ఆంధ్ర రాష్ట్రాన్ని పాలించిన దానిలో భాగంగా తిరువూరు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో చెప్పాలని చేయలేని వాటికి నేను సైతం సెల్ఫీ చాలెంజ్ అంటూ. మీకు సెల్ఫీ చాలెంజ్ విస్తరటం జరిగిందని దీనికి మీ స్థానిక ఎమ్మెల్యే రక్షణ నిధితో సమాధానం చెప్పించాలని లేదా ఓపెన్ డిబేట్ చేద్దాం అని సవాల్ విసిరారు.

## ఇస్లాంలో అంటరానితనం లేదు : తంగిరాల సౌమ్య



నందిగామ పట్టణం అశోక్ నగర్ ఈద్గా వద్ద శనివారం నాడు తెదేపా శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులకు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, దానాలు, ధర్మాలు చేపడతారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం, మళ్లీ నెలవంక రాకతో ముగుస్తుంది. రాజు, రైతు, ధనిక, పేద, జాతి, వర్గ బేధాలు లేకుండా అందరూ ఒకరికొకరు భుజానికి భుజం, పాదానికి పాదం కలిపి నమాజుకై రోజుకు ఐదు సార్లు నిలబడి విశ్వమానవ సోదర భావాన్ని చాటుతారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ అల్లాహ్ అనుగ్రహం అనునిత్యం ఉండాలని, మీ జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూన్నానని ఆమె అన్నారు.

## పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తిరువూరు ఈద్గాలో ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదర, సోదరీమణులకు తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శావల దేవదత్ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ హుస్సేన్, తెలుగు యువత షేక్ హుస్సేన్, లీగల్ సేల్ కొత్తపల్లి ఆనంద్ స్వరూప్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



గత రంజాన్ ఈద్గా వద్ద శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దారుల్ ఉరబ-గుసుల్ ఖానా నిర్మాణం తన సొంత ఖర్చులతో చేయిస్తానని మాట ఇచ్చి 2.70లక్షలతో నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకోవడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం దారుల్ ఉరుభ-గుసుల్ ఖానా నిర్మాణం పూర్తి చేసినందుకు ముస్లింలు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఇటీవల జరిగిన గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా గెలిచిన టీడీపీ సానుభూతి పరుడు కెవికె సురేష్‌ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా సత్కరించి. అభినందించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని)

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/



వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని తప్పుడు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన వైసీపీ. కాని నాలుగేళ్ల గడిచిన పూర్తిచేయలేదు. వెలుగొండ ప్రాజెక్టుకు నాంది పలికింది చంద్రబాబు, ప్రాజెక్టు పూర్తి చేసేది కూడా చంద్రబాబే.
- కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## చంద్రబాబు నాయుడుపై దాడి చేయడం హేయమైన చర్య : ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్



కందుకూరు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మానికి ఎర్రగొండపాలెం విచ్చేయుచున్న సంద ర్భంగా మంత్రి ఆదిమూలం సురేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ని అడ్డుకొని వారి కాన్వాయ్ పై రాళ్ళ దాడి చేయడం హేయమైన చర్య అని టిడిపి తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది అనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైయస్సార్ సీపీ అధికారం కోల్పోతుం దని భావించి ఇలాంటి దిగజారుడు చర్యలకు ఒక మంత్రి ఆధ్వర్యంలో కులాల పరంగా రెచ్చగొట్టడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పర్య టన అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చంద్రబాబునాయుడు సభ నిర్వహించిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావ డం, యువగళం పాదయాత్ర లో ప్రజలు తండో పతండాలుగా పాల్గొనడం చూసి, రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని గ్రహించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి ఫ్యాక్షన్ సంస్కృతికి పాల్పడుతున్నారని అన్నారు. మరలా ఇలాంటి సంఘటన పునరావృతం అయితే సహించేది లేదని డాక్టర్ శ్రీకాంత్ హెచ్చరిం చారు. ఎర్రగొండపాలెం లో జరిగిన సంఘట నలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం మంచిది కాదని అన్నారు. ఇలాంటి ఉద్రిక్త వాతావరణం ముందే నెలకొంటుందని పోలీసులకు తెలిసిన వారు నిస్సాయ స్థితిలో ఉండటం ప్రజాస్వామ్యా నికే నష్టమని అన్నారు. భవిష్యత్తులో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని డాక్టర్ శ్రీకాంత్ హెచ్చరించారు.

## యర్రగొండపాలెం సంఘటనపై అడిషనల్ ఎస్పీకి టిడిపి నేతల ఫిర్యాదు



ఎర్రగొండపాలెం నియోజకవర్గం పర్యటనలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై పురపాల క శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, వైసిపి నాయకులు చేసిన దాడులను ఖండిస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అడిషనల్ జిల్లా ఎస్పీని కలిసి కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ దామచర్ల జనార్ధన్ రావు, కొండెపి శాసనసభ్యులు డా.డోల బాల వీరాంజనేయ స్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కనిగిరి నియోజ కవర్గం తెదేపా ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, కందు కూరు మాజీ శాసనసభ్యులు డా. దివిశివరామ్, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ కంచర్ల శ్రీకాంత్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## వైసిపి అల్లరి మూకలు తెగబడ్డాయి: ఎరిక్షన్‌బాబు



మంత్రి సురేష్ వైసీపీ కార్యకర్తలకు మద్యం పోయించి చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై రాళ్ల దాడి చేయించారని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆరోపించారు. వైసీపీ అల్లరి మూకలు కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడిలో 5 మంది టీడీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయని, గాయపడిన వారిలో ఒకరు ఒంగోలు, మరొకరు మార్కాపురంలో చికిత్స పొందుతున్నారని అన్నారు. దళితులపై సురేష్ కపట ప్రేమ ఒలకబోస్తున్నారా. సురేష్ నీకు దమ్ముంటే వైసీపీ పాలనలో దళితులకు జరుగుతున్న అన్యాయంపై జగన్‌ని ప్రశ్నించాలని అన్నారు. అక్రమాస్తుల కేసులో న్యాయ విచారణ ఎదుర్కొంటున్న నీవు చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు. నీకంటే ముందే ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా.. నాదగ్గర నీ చిల్లర రాజకీయాలు చెల్లవని, అధికారమదంతో చంద్రబాబు నాయుడిపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. చంద్రబాబు పర్యటన ప్రభంజనంతో యర్రగొండపాలెంలో వైసీపీకి పతనం ప్రారంభమైందని ఆయన అన్నారు.

## చంద్రబాబు పర్యటనను దిగ్విజయం చేశారు ప్రజలకు కృతజ్ఞతలు: నారాయణరెడ్డి



చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనను మునుపెన్నడూ లేని విధంగా దిగ్విజయం చేసిన ప్రజలకు పేరుపేరునా మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు నారాయణరెడ్డి జవహర్ నగర్‌లోని స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనను మునుపెన్నడు లేని విధంగా మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి దిగ్విజయం చేశారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు. మహిళల సదస్సు, రోడ్ షో, బహిరంగ సభకు ప్రజలు పోటెత్తి ప్రజలు ప్రభుత్వంపై ఉన్న తమ వ్యతిరేకతను తెలియజేశారు అని ఇదంతా శుభ పరిణామం అని తెలిపారు. సమయం లేకపోయినా కార్యకర్తలు బాధ్యతయుతంగా పనిచేసి తమ అధినేత మెప్పు పొందారని అందరికీ ధన్యవాదాలు అన్నారు.

## సూళ్లూరుపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



సూళ్లూరుపేట రూరల్ మండల అధ్యక్షులు కొక్కు శంకరయ్య అధ్యక్షతన సూళ్లూరుపేట మండలం వెలగల పొన్నూరు సుగుపల్లి పంచాయతీలలో ఇదేమి కర్మ మన రాష్ట్రాని కి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యా రు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి సూచనలు సలహాలు స్వీకరిస్తూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి గురించి.నేడు వైకాపా ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి తెలుసుకున్నారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని దళితులపై దాడులు మహిళలపై అత్యాచారాలు ఈ వైకాపాలు ఎక్కువయ్యాయని చెప్పారు.



రంజాన్ సందర్భంగా నంద్యాలలో అల్ పుర్ ఖాన్ మస్జీద్ (ఈద్గా)లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నంద్యాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యుడు భూమా బ్రహ్మానంద రెడ్డి .

## చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్ పై వైసీపీ రౌడీ ముఖాలు రాళ్ల దాడిని చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కోరారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెదేపా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఎర్రగొండపాలెంలో మాజీ సీఎం చంద్రబాబు కాన్వాయ్‌పై వైసీపీ రౌడీమూకల దాడి పిరికిపంద చర్యేన న్నారు.ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు కాపాడటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ఆయన తెలిపారు. మాజీ సిఎం చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేకే అల్లర్ల కు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు రాష్ట్ర అభివృద్ధిని, మరచి చంద్రబాబు నాయుడు,నారా లోకేష్‌ల పర్యటనలను అడ్డుకోవడమే పని పెట్టుకున్నారన్నారు.

## జగన్ సైకోఇజానికి పరాకాష్ట
### ఇంటూరి నాగేశ్వరరావు



చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడం జగన్ రెడ్డి సైకోఇజానికి, రౌడీయిజానికి పరాకాష్ట అని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ బెదిరించడం, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం వైసిపి నేతలు మానుకోవాలి. స్థానిక ఎమ్మెల్యే బండారం ప్రజలకు తెలిసిపోయిందని, అయిన వాళ్లకు దోచిపెడుతూ, ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెడుతున్నారు. అలా చేస్తే సహించేది లేదని కందుకూరు ప్రజానీకం ఆయనను నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సమక్షంలోనే రాళ్ల దాడి చేయడం పిరికిపంద చర్య. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించుకోవాలి. ఇలాంటి చర్యలు మానకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదు.

- పరిటాల సునీత, మాజీ మంత్రి



# మాటలు కోటలు దాటుతాయి.. చేతలు గడప దాటవు

## రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సెల్ఫీ ఛాలెంజ్



రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు రిజర్వాయర్‌కు నీరు అందించే ప్రాజెక్టుకు సంబంధించిన కాల్వ వద్ద నుంచి ఆమె ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. టిడిపి హయంలో రూ.804 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. జీడిపల్లి జలాశయం నుంచి పేరూరు జలాశయానికి నీరు అందిస్తూ మధ్యలో పుట్టకనుమ, సోమర వాండ్లపల్లి రిజర్వాయర్లను నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు భూసేకరణ నిధులు కూడా కొంతమేర కేటాయించింది. అప్పట్లో 30% వరకు కాలువ పనులు కూడా జరిగాయి. అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక ఏమాత్రం ముందుకు సాగలేదని ఆమె విమర్శించారు.

# పలు చోట్ల 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'

### కొత్తపల్లిలో...

లోకేష్ పాదయాత్ర వేయి కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా కొత్తపల్లిలోని టీడీపీ కార్యకర్తలు, నాయకులు శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి , కొత్తపల్లి మండల అధ్యక్షుడు జెడ్ వెంకట్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామి గౌడ్, తెలుగు యువత నాయకులు ప్రశాంత్ రెడ్డి, మల్లికార్జున, హరినాథ్ రెడ్డి, మోహన్ యాదవ్, పుల్లారెడ్డి శివారెడ్డి, రాజు, శేఖర్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు యాదవ్,జానకి రాముడు, శివరామన్ యాదవ్, మల్లికార్జున నాయక్, బాలచంద్రుడు, సూరి నాయక్, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

### రాజగోపాలపురంలో...

సత్యవేడు మండలంలోని రాజగోపాలపురంలో సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ హెలెన్ హేమలత గారు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ గారు, మాజీ ఎమ్మెల్యే హేమలత గారు, మరియు మాజీ ఎంపీపీ మస్తాన్ యాదవ్ గారు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ భాష, క్లస్టర్ ఇంచార్జ్ శివ, గ్రామ నాయకులు చంద్రమోహన్ రాజు, గోవింద చౌదరి, మునస్వామి యాదవ్, గిరి ముదిరాజ్, మోహన్, షణ్ముఖగం, ఈశ్వర్, శశి మోహన్ నాయుడు, సంపత్ కుమార్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, దిలీప్, దాహూద్, ధన, బాలాజీ రెడ్డి, గుర్రప్ప, మధు యాదవ్, చక్రపాణి రెడ్డి, రమణారెడ్డి,దుష్యంత రాజు, బాలరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



రాజగోపాలపురంలో జరిగిన 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

### పొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో...

పొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరగొట్టాలు వీధిలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, మజీద్, గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష,షాకీర్, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



పొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో సమస్యలు తెలుసకుంటున్న నాయకులు



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

- టిడిపి నేత చమర్తి జగన్ రాజు

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె, నీలిపల్లి, టంగుటూరు గ్రామాల్లో ఆయన ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాను ముస్లింలకు పంపిణీ చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరులకు పండుగను ఘనంగా సంతోషంగా జరుపుకునే దానికి ప్రతి రంజాన్ పండుగ రోజు చౌక దుకాణాల ద్వారా చంద్రన్న రంజాన్ తోఫాను పంపిణీ చేసేవారని అదే స్ఫూర్తితో రంజాన్ సందర్భంగా నియోజకవర్గంలోని దాదాపు 4 వేల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాడపూరి హేమలత, తోట శివశంకర్, షేక్ నూరుల్లా, కల్లూరు సుబ్బరాయుడు, రియాజ్, కాజా, పీరా, జుల్ఫికర్,షఫీఉల్లా, ఫయాజ్, సతీష్ రాజు, శేషారెడ్డి, వెంకటేష్, సూర్యరాజు, రాజేష్ వర్మ, వినోద్ రెడ్డి, రాజశేఖర్, తోటమల్లి, సురేష్ పాల్గొన్నారు.



## యువగళం దిగ్విజయంగా కొనసాగాలని ప్రత్యేక పూజలు

నారా లోకేష్ యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూపురం తెదేపా ఆధ్వర్యంలో సూగూరు ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 టెంకాయలు కొట్టి పాదయాత్ర దిగ్విజయంగా నాలుగు వేల కిలోమీటర్లు పూర్తి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## చంద్రబాబుపై రాళ్ల దాడి అమానుషం

చంద్రబాబు కాన్వాయ్‌పై ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో జరిగిన రాళ్ల దాడికి నిరసనగా అనంతపురం అర్బన్ ఇంచార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాలతో అర్బన్ టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. మంత్రి ఆదిమూలపు సురేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు. భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తి చేసుకొని ఈద్ - ఉల్ - ఫితర్ జరుపుకుంటున్న ముస్లింలందరికీ ఆ అల్లా చల్లని దీవెన ఉండాలని కోరుకుంటూ ఈద్ ముబారక్.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



# చంద్రబాబు పై రాళ్ల దాడి అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట

జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ సీఎం చంద్రబాబు నాయుడుపై రాళ్ల దాడి అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో మాట్లాడుతూ ఎర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్‌పై వైసీపీ రౌడీమూకల దాడి పిరికిపంద చర్య అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు కాపాడటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేకే అల్లర్లకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు రాష్ట్ర అభివృద్ధిని, మరచి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పర్యటనలను అడ్డుకోవడమే సరిపోయిందని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ సభలకు



వస్తున్న ప్రజాధారణ చూస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ వణుకుతోందని అందుకే ఎర్రగొండపాలెంలో చంద్రబాబును అడ్డుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఇదంతా వివేకా హత్య కేసు డైవర్ట్ చేయడానికే వైసీపీ డైవర్ట్ రాజకీయాలు చేస్తోందని అన్నారు. మంత్రి సురేష్ బాధ్యత మరచి వీధిరౌడీలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. వైసిపి ప్రభుత్వం దళితులపై దాడులు చేసినప్పుడు మంత్రి సురేష్ ఎక్కడ ఉన్నారని మంత్రి సురేష్ ని వెంటనే మంత్రి పదవి నుండి గవర్నర్ భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడులు జరుగుతాయని పోలీసులకు ముందే తెలిసినా పట్టించుకోలేదని , చంద్రబాబు భద్రతా సిబ్బందికి గాయాలు పోలీసుల వైఫల్యమే అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి వాసుదేవరెడ్డి, దాదు, ఫయాజ్ సనావుళ్ళ, తదితర పాల్గొన్నారు.



## ముప్పాళ్ళ మండలంలో కన్నా లక్ష్మీనారాయణ పర్యటన

మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ శనివారం పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలంలో పర్యటించారు. ముప్పాళ్ళ గ్రామంలో రంజాన్ పండగ సందర్భంగా నిర్వహించిన "ముప్పాళ్ళ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 15" క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడపా నాగేంద్ర, కనుమూరు బాజీ చౌదరి, కండ్లకుంట సర్పంచ్ బాలకృష్ణ, వెంకట్రామయ్య కోమటినేని శ్రీనివాస్, అంచుల నరసింహారావు, అబ్బూరు రమేష్, షేక్ అనీఫ్, షేక్ బాబు, బురుగుబండ వెంకట్రామయ్య, తోట శ్రీనివాసరావు, బలిజేపల్లి సీతారామయ్య, హనుమయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు సంబరాలు



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉద్యోగుల పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగాటీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేకును మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోసి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. వైసిపి ఎన్ని అడ్డంకులు సృష్టిస్తున్నా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను ఆపలేరన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి వెంకట రామరెడ్డి, ఓగిరెడ్డి రాధాకృష్ణ రెడ్డి, సుబ్బారెడ్డి, బాసి, బాబా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీమంత్రి

జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో పై వైస్సార్సీపీ రౌడీ మూకలు రాళ్ళ దాడి చేయటాన్ని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు తీవ్రంగా ఖండించారు. మలికిపురం మండలం గొల్లపాలెంలో జరిగిన సమావేశంలో శనివారం గొల్లపల్లి మాట్లాడుతూ. ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా రాష్ట్ర మంత్రి అదిమూలం సురేష్ గుడ్డలు విప్పుకుని రోడ్డుకు అడ్డంగా కూర్చోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమలు మర్చిపోయి చంద్రబాబు, లోకేశ్ యాత్రలను అడ్డుకోవడమే సరిపోయిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ



ప్రజల నమ్మి మోసపోయారని ఆయన ఆరోపించారు. రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనే సత్తా లేక ఇలాంటి ఘటనలకు అధికార పార్టీ పాల్పడుతుండటం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు.

## తెలుగుదేశ విజయానికి కృషి చేస్తాం



మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిక్కారెడ్డి సమక్షంలో ఎమ్మిగనూరు ఆయన స్వగృహంలో శనివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 2024 లో జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పాలకుర్తి తిక్కారెడ్డి విజయానికి సైనికుల్లా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఈరప్ప, ఉరుకుందు, కోసిగి ఉసేని, అయ్యప్ప, మేకల నరసింహులు, నరసప్ప, హనుమంతు, శంకర్, రామాంజిని ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి తిక్కారెడ్డి, యువ నాయకులు పాలకుర్తి దివాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## టిడిపి సీనియర్ నేత మోహనయ్య మృతి

ఒంటిమిట్ట మండలం మండపం పల్లి పంచాయతీ అచ్చంపేట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండల ఉపాధ్యక్షుడు మరియు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వర్ణం మోహనరావు ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన మరణం టిడిపికి తీరని లోటని అన్నారు.



## మంత్రి సురేష్ చదువుకున్న మూర్ఖుడు: దేవతోటి నాగరాజు

యర్రగొండపాలెం లో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడి కాన్వాయ్‌పై రాళ్ల దాడి వైకాపా రౌడీ రాజకీయాలకు నిదర్శనం. మంత్రి సురేష్ చదువుకున్న మూర్ఖుడని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు విమర్శించారు. నిరసన పేరుతో ప్రశాంతమైన యర్రగొండపాలెం ప్రాంతంలో కవ్వింపు చర్యలకు పాల్పడి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు కాన్వాయ్ పై వైకాపా మూకలు దాడి చేసి భద్రత సిబ్బందిని గాయపరచడం ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదమం. ప్రతిపక్ష నేత చంద్రబాబుపై రాళ్ల దాడి ప్లాన్ జగన్ రెడ్డి, ఐ-ప్యాక్‌దే. రూట్ మ్యాప్ తెలుసుకుని మరీ దాడికి దిగుతుంటే పోలీసులేం చేస్తున్నారు? జగన్ రెడ్డి సమావేశాల్లో ప్రతిపక్షాల నిరసనలకు పోలీసులు అనుమతిస్తారా ? మంత్రి సురేష్ రౌడీ మూకల్ని ముందస్తు అరెస్టు ఎందుకు చేయలేదని పోలీసులను నిలదీశారు .దళితుల్లో జగన్ రెడ్డిపై పెరుగుతున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే రాళ్ల దాడి కుట్ర పన్నారన్నారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

## ఇసుక బకాసురులు

ఇసుక అందుబాటులో లేక సామాన్యుడు సామాన్యులు ఇక్కట్లు పాలవుతుంటే మన ఇసుకను పొరుగు రాష్ట్రా లకు అక్రమంగా తరలిస్తూ వైసిపి నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుకను లారీల్లో హైదరాబాద్‌కు పంపిస్తున్న అధికార పార్టీ నేతలకు కాసుల వర్షం కురుస్తున్నది. అందుకనే నేతలు బరితెగించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బికేలు, ఇతర అభివృద్ధి కోసం అంటూ మండల స్థాయి అధికారులపై ఒత్తిడి చేసి అనుమతులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తు తున్న ఉన్నతస్థాయి అధికారులకు కిక్కురుమనక పోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎక్కడికక్కడ రాత్రిపూట తవ్వకాలు సాగిస్తూ ఇసుక దోపిడీ చేస్తున్నారు. లారీల ద్వారా తెలంగాణ కు ముఖ్యంగా హైదరాబాద్ కు తరలిస్తూ లక్షల లక్షలు గడిస్తున్నారు. ఈ ఈ వ్యాపారాన్ని అడ్డుకునే ప్రయత్నం సర్కార్ చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సూర్యాపేట జిల్లా కోదాడలో తరుచూ కేసులు నమోదు చేస్తుండడంతో అక్రమార్కుడు అక్రమార్కులు డొంక రోడ్లను ఎంచుకొని తమవపని కానిస్తున్నారు. వైసిపి పెద్దల అభయ హస్తం ఉండడంతో నేతలు ఎటువంటి భయం లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖాధికారులు సైతం పట్టించుకోవడం మానేశారు. ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి చేస్తుండటంతో అధికారులు మిన్నకుండిపోతున్నారు. నాలుగు రోజుల క్రితం మున్నేటిలో సాగుతున్న ఇసుక తవ్వకాలకు అరికట్టానికి సంబంధిత అధికారులు, పోలీసులు వెళ్లారు. వారిపై వైసీపీ నేతలు చిందులు తొక్కడం విశేషం. అంటే కాదు అసభ్య పదజాలంతో దూషించారు. ఇంత జరుగుతున్న అధికారులు, పోలీసులు నిస్సహాయంగా ఉండిపోవటం ఆశ్చర్యం కలిగించింది. అంతేగాకుండా పూర్తిగా మెత్తబడి పోయి వైసిపి నేతలను బుజ్జగిస్తూ బతిమిలాడుతూ ఇసుకను అన్ లోడ్ చేయించి లారీలను జెసిబి ని బయటికి పంపిం చారు. పరిస్థితిని పరిశీలిస్తే అధికారులు ఎటువంటి నిస్సహా య స్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయ సలహా పేరుతో పోలీసులు తాత్సారం చేస్తున్నారు. తప్ప కేసు నమోదు చేయడానికి ముందుకు రావ టం లేదు. దీనిని బట్టి చూస్తే వైసిపి పెద్దలు ఒత్తిడి ఏ స్థాయి లో ఉందో అర్థం చేసుకోవచ్చు. టిడిపి హాయాంలో ఇసుక ఉచితంగా దొరికేది. రవాణా ఖర్చులు భరిస్తే సరి పోయేది. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక కొనాలంటే ఐదారు వేలు అవుతుంది. అంతపెట్టికొనే శక్తి లేని పేదలు సొంత అవసరాల కోసం ఒక టాక్టర్ తెచ్చుకుంటే పెద్ద నేరమై కూర్చుంటుంది. కనికరం లేకుండా కేసులు నమోదు చేసి అపరాధ రుసుము వసూలు చేస్తున్నారు. అధికారులు దోపిడి సాగిస్తున్న వైసీపీ నేతల వైపు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం.

# మానసిక ఒత్తిళ్ళను వరాలుగా మార్చుకోవాలి !





ఆధునిక సమాజంలో మానసిక ఒత్తిడి తీవ్ర సమస్యగా పరిణమించింది. ఎవరితో మాట్లాడినా ఒత్తిడి, ఒత్తిడి అంటూ తమ అవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు రుగ్మతలకు చికిత్స కోసం వెళ్లి నపుడు డాక్టర్లు ఒత్తిడి తగ్గించు కోమని సలహాలు ఇస్తున్నారు. దీంతో ఒత్తిళ్ల నిర్వహణ, ఉపశమన మార్గాలు తెలుసుకోవాలని అందరూ భావిస్తున్నారు. అయితే ఒత్తిడే వరమనే కొందరు కొందరు నిపుణులు అంటున్నారు. దీనిపై అవగాహన పెంపొందించు కుంటే మంచిది .

నేను 15 ఏళ్ల క్రితం నెల్లూరులో ఎంబీఏ కాలేజ్ విద్యార్థులకు శిక్షణ ఇస్తూ మానసిక ఒత్తిళ్లకు గల కారణాలు అడిగాను. సిలబస్ ఎక్కువని, సమయం చాలడం లేదని, లెక్చరర్లు సరిగా పాఠాలు చెప్పడం లేదని రక రకాల కారణాలు చెప్పి అందరినీ నిందించా రు. దీంతో నేను వారికి ఒక సన్నివేశం చెప్పి అవగాహన కలించడానికి ప్రయత్నించాను. క్లాసులో నిర్లక్ష్యంగా ఉన్న ఒక ఎంబీఏ విద్యార్థిని వారి విభాగ అధిపతి పిలిచి మందలించారు. రేపటికి ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేయక పోతే పరీక్షల్లో కూర్చో పెట్టమని హెచ్చరించారు. అతను సహ విద్యార్థి రాచిన ప్రాజెక్ట్ తీసుకుని ఇంటికి వెళ్ళాడు. రాత్రంతా మేలుకుని ప్రాజెక్ట్ పూర్తి చేయాలని భావించాడు. అయితే ఆ రాత్రి రెండు గంటల రైలులో అతని అమ్మమ్మ చెన్నై నుంచి వస్తోందని, స్టేషన్‌కు వెళ్లి ఆమెను తీసుకుని రావాలని అతని తల్లి చెప్పారు. స్టేషన్ వారి పల్లెకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. వారి ఇంటిలో ఉన్న సైకిల్‌పై వెళ్లి ఆమెను తీసుక రావాలి. ఇప్పుడు అతని పరిస్తితి ఎలా ఉంటుందని అడిగితే దాదాపు అందరూ ఒత్తిడి, కోపం తలెత్తుతుందని చెప్పారు. అతని తల్లి ప్రాధేయపడి ఒంటి గంటకు టీ ఇచ్చి పంపడానికి ప్రయత్నం చేసింది. అతను బాధ పడుతూ సైకిల్ వద్దకు వెళ్ళి చూస్తే రెండు చక్రాల టైర్లలో గాలి లేదు. ఇంటిలో గాలి కొట్టే పంపు కూడా లేదు. ఇప్పుడు అతని మానసిక పరిస్తితి ఎలా ఉంటుందని ప్రశ్నించాను. కోపం, అవేశం కట్టలు తెంచుకుని వస్తుందని, సైకిల్ ను తంతాడని, అమ్మ, అమ్మమ్మ, నాన్న, విభాగ అధిపతిని తిడతాడని చెప్పారు. అయితే చిన్న సవరణ చేస్తానని చెప్పను. ఆ వచ్చేది అమ్మమ్మ కాదని, బిబిఏ చదువుతున్న అందమైన అతని మేనత్త కూతురని అన్నాను. అంతే అందరూ కేరింతలు కొట్టారు, సైకిల్ అవసరం లేదు స్టేషన్‌కు పరిగుత్తుతాడని ఒకరు అన్నారు. సాయంత్రమే స్టేషన్ కు వెళ్లి అక్కడే ప్రాజెక్టు రాసు కుంటాడని మరొకరు చెప్పారు. ఇంకా చాలా కొంటె జవాబులు చెప్పారు. పోనీ అమ్మమ్మ మోటారు సైకిల్ కొనడానికి లక్ష రూపాయలు తీసుకు వస్తున్నదని తెలిస్తే అనగానే చప్పట్లు కొట్టారు. అతని కుటుంబం చితికిపోయి ఉన్నప్పుడు అమ్మమ్మ ఆదుకున్న విషయం గుర్తుకు వస్తే అన్నప్పుడు నెమ్మదిగానే వెళ్లక తప్పదన్నారు. అంటే ఆసక్తి, అవసరం, లక్ష్యం, బాధ్యత గుర్తుకు వచ్చినపుడు ఒత్తిడి నుంచి అధిగమించే మార్గాలు ఆలోచిస్తాము కదా అన్నాను. దానికి అందరూ చప్పట్లు కొట్టి, ముక్తకంఠంతో అవునన్నారు.

**ప్రతికూల స్పందనే ఒత్తిళ్లకు కారణాలు :**

మానసిక ఒత్తిడికి మనసే కారణం. ఒక సమస్య లేదా కష్టం ఎదురైనపుడు మనం స్పందించే తీరును బట్టి ఒత్తిడి, దాని స్థాయి ఆధారపడుతుంది. ప్రతికూలంగా ఆలోచిస్తే భయం, ఆందోళన కలుగుతుంది. మార్గం తెలికుంటే సంఘర్షణ మొదలవుతుంది. కోపం, ఆవేశం, బాధ, ఒత్తిడి మొదలవు తుంది. ఆ స్థితిని ఎదుర్కోవ డానికి శరీరంలో అడ్రినలిన్, కార్టిసాల్ అన్న హార్మోన్లు విడుదల అవుతాయి. నాడీ వ్యవస్థ తీవ్రంగా స్పందిస్తుంది. గుండె కొట్టుకునే వేగం, రక్త ప్రసరణ పెరుగు తుంది. శ్వాస ప్రక్రియ జోరందుకుంటు ంది. అరిచేతులు, పాదాలలో చమట పడుతుంది, పెదాలు తడారి పోతాయి. నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. ఏకాగ్రత దెబ్బతింటుంది, జ్ఞాపక శక్తి సన్నగిల్లుతుంది.ఆకలి మందగిస్తుంది, నిద్ర సమస్యలు తలెత్తుతాయి. ఆత్మ విశ్వాసం దెబ్బతింటుంది, వివేకం నశిస్తుంది. ఇవన్నీ ఒత్తిడి లక్షణాలు. అంటే అన్ని లక్షణాలు అందరిలో కనిపిస్తాయని చెప్పలేము. ఈ విధమైన ఒత్తిడిని దీర్ఘకాలం అనుభవిస్తే రక్తపోటు, మధుమేహం, గుండె సమస్యలు, గ్యాస్ట్రిక్ ట్రబుల్, అల్సర్ ఇతర శారీరక రుగ్మతలు తలెత్తుతాయి. కొందరిలో తీవ్ర స్థాయి డిప్రెషన్ కు దారి తీసి ఆత్మ హత్యకు ప్రేరణగా మారుతుంది. శరీరంలో రోగనిరోధక శక్తి క్షీణిస్తుంది.

**ఒత్తిడిని వరంగా మార్చు కోవాలి !**

సమర్థులు, నైపుణ్యాలు ఉన్నవారికి ఒత్తిడి వరంగా మారుతుందని సైకాలజిస్టులు చెపుతారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ఓటమే గెలుపుకు పునాది అంటారు. క్రింద పడకుండా సైకిల్ తొక్కడం, నీళ్ళ మింగకుండా ఈత నేర్చు కోవడం సాధ్యం కాదంటారు. సమస్యలను సవాళ్ళుగా స్వీకరించాలంటారు. దీనికి సానుకూల దృక్పథం, ఆశావాదం,ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవాలి. సామాజిక స్పృహ, సమస్యల పట్ల అవగాహన, జ్ఞానం, వికాసం ఉన్నప్పుడే ఆలోచనలో మార్పు వస్తుంది. ప్రాధాన్యతా క్రమంలో పనిచేయడం, నిర్మొహమాటంగా వ్యవహరించడం, సమయపాలన పాటించడం, సూక్ష్మంగా పనిచేయడం అలవర్చు కుంటే ఒత్తిళ్లు దరిచేరవు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం అలవాటు చేసుకుంటే సంఘర్షణ తగ్గిపోతుంది. నిర్ణయాత్మక శక్తి ఉన్న వారిని చూస్తే సమస్యలు పారిపోతాయి. సమతులాహారం,చక్కని వ్యాయామం, సరిపడా నిద్ర, సత్సంబంధాలు కలవారిలో సానుకూల హార్మోన్లు పుష్కలంగా విడుదల అవుతాయి.శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడు నాడీ వ్యవస్థ దృఢంగా మారి ఒత్తిడిని తట్టుకుంటుంది. అలాగే ఆటలు, క్రీడలు, అభిరుచులు, అలవాట్లు, మానవ సంబంధాలు, ధ్యానం, ప్రార్థన, దైవారాధన లాంటివి ఒత్తిళ్ళ నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో విజేతలు అయిన వారి జీవితాలను పరిశీలిస్తే వారు ఎదుర్కొన్న కష్టాలు, సమస్యలు అవరోధాలు తెలుస్తాయి. అలాగే ఆ సమస్యలే వారిని రాటు తేల్చి వరాలుగా మారాయని అర్థం అవుతుంది. కాబట్టి సామర్థ్యాలు, నైపుణ్యాలు, చైతన్యం, చాకచక్యం చురుకుదనం పెంపొందించు కుంటే ఒత్తిళ్లే వరాలుగా మారుతాయి.



**డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,**
రాష్ట్ర అధికార ప్రతినిధి

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రజావాణి



పవిత్రమైన నెల రోజులు ఉపవాసం ఉండి, పరులకి సేవ చేస్తూ, అల్లా ప్రార్థన చేసి నేడు రంజాన్ పండుగ జరుపుకుంటున్న అందరికీ రంజాన్ శుభాకాంక్షలు

- వంగలపూడి అనిత.

# చంద్రబాబుపై దాడికి జగన్ దళితుల్నే పావులుగా వాడుకున్నాడు: నక్కా ఆనంద్ బాబు



యర్రగొండపాలెంలో నిన్న టీడీపీఅధినేత చంద్రబాబుపై జరిగిన రాళ్లదాడికి వ్యూహరచన చేసింది జగన్, సజ్జల, ఐప్యాక్ సంస్థేనని, వారికుట్రలో మంత్రిసురేశ్ పావుగా మారి తనగొ య్యి తానే తీసుకున్నాడని, వివేకాహత్యకేసు విచారణపై సురేశ్ నిజాలు మాట్లాడబట్టే, నిన్న టికుట్రలో ముఖ్యమంత్రి అతన్ని బలిపశు వుని చేశాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. " వైసీపీ కంచుకోటలైన మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో చంద్రబాబుకు లభించినప్రజాదరణ చూసి పాలకులకు మతిభ్రమించింది. దాంతోనే జగన్, సజ్జల నీచమైన కుట్రపూరిత ఆలోచనకు తెరలేపి యర్రగొండపాలెంలో టీడీపీ అధినేతపై దాడిచేయించారు. చంద్రబాబుపై జరిగినరాళ్లదాడి ప్రభుత్వ, ఐప్యాక్ టీమ్ సంయుక్త వ్యూహరచనలో భాగంగా జరిగిందేనని, యర్రగొండపాలెంలో టీడీపీఅధినేతను అడ్డుకున్న కుట్రలో ప్రభుత్వం కుట్రలో భాగంగానేదళితుల్ని తెరపైకి తెచ్చింది. మంత్రి ఆదిమూలపు సురేశ్ నిన్న తన సహజత్వానికి భిన్నంగా ప్రవర్తించాడు. అధికారంలో ఉన్నవారు గుడ్డలు ఊడదీసు కొని తిరగడం ఎప్పుడైనా చూశామా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి, సజ్జల, ఐప్యాక్ కలిసి చేసిన కుట్రలో నిన్న సురేశ్ పావుగా మారి తానే బలిపశువు అయ్యాడు. నిన్న సురేశ్ వెంట ఉన్నగుంపులో దళితులు కేవలం 10, 15 మంది మాత్రమే ఉన్నారు. మిగిలనవారంతా వివిధ కులాలవారు. ఏదైనా జరగరాని ఘోరం జరిగితే దళితులే ఛస్తారనే జగన్ వారిని ముందుపెట్టి, చంద్రబాబుని తనపార్టీ కిరాయిమూకలతో అడ్డుకొని, కావాలనే రాళ్లు వేయించారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రిపై కళ్లముందే దాడి జరుగుతున్నా పోలీస్ వ్యవస్థ నిమ్మకు నీరెత్తిన ట్టుగా వ్యవహరించింది.

చంద్రబాబు పర్యటన ఉందని, తగుజాగ్రత్తలు తీసుకోవాలని టీడీపీ నేతలు, స్థానిక ఎస్పీని కోరినా ఆయన ఎందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు? మాజీముఖ్యమంత్రి, ఎన్.ఎస్.జీ భద్రతలో ఉన్నవ్యక్తి ప్రాణాలకే ముప్పు వాటిల్లేలా వ్యవహరించారంటే, దానికి కారణం ప్రభుత్వ, పోలీస్ విభాగాల వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. దళితుల ఓట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్, నాలుగేళ్లలో దళితజాతిని నామ రూపాలు లేకుండాచేశాడు. దళితుల సబ్ ప్లాన్ తీసేశాడు. చంద్రబాబు దళితులకోసం ప్రత్యేకంగా అమలుచేసిన 28పథకాల్ని రద్దుచేశాడు. డాక్టర్ సుధాకర్ మొదలు ఇటీవల జగన్ సొంతజిల్లాలో చనిపోయిన డాక్టర్ అచ్చెన్న వరకు ఎందరు దళితుల్ని ఈప్రభుత్వం, ముఖ్యమంత్రి బలితీసుకున్నారు? ఎందరు దళిత మహిళ ల్ని, యువతుల్ని అత్యాచారాలతో బలితీసుకున్నారని ప్రశ్నించారు.

జగన్మోహన్ రెడ్డి దళితుల్ని బలితీసుకుంటున్నా, వారి మానప్రాణాలు హరిస్తున్నా ఏనాడూ నోరెత్తని దళితమంత్రులు, ఎమ్మెల్యేలు, వైసీపీ దళిత నేతలు నేడు సిగ్గు లేకుండా జగన్ విసిరే బిస్కట్లకు ఆశపడి చంద్రబాబుని అంటున్నారు. టీడీపీ ప్రభుత్వంలో దళితులకు బ్రహ్మాండమైన పథకాలు అమలుచేసింది. ప్రత్యేకంగా వారి సంక్షేమానికి వేలకోట్లు కేటాయించిన ఘనుడు చంద్రబాబునాయుడే. బాధితులైనవారి కుటుంబాలను పరామర్శించడానికి చంద్రబాబునాయుడు, టీడీపీనేతలు బయటకువస్తే అడ్డుకుంటా రా? రౌడీలు, గూండాలు, కిరాయిమూకలతో టీడీపీ అధినేతపై రాళ్లు రువ్విస్తారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబుపై జరిగిన రాళ్లదాడిలో ఎన్.ఎస్.జీ కమాండెంట్ కు తలకు తీవ్ర గాయమైంది.

అంతబరితెగించి ఘాతుకానికి పాల్పడ్డారంటే కేవలం ఎన్.ఎస్.జీకమాండోలు కాల్పులు జరిపేలా వారిని రెచ్చగొట్టడానికే ఈ విధమైన దష్కర్యకు పాల్పడ్డారు. బాబుగారిని రక్షించడానికి ఎన్.ఎస్.జీ కమాండోలు ఫైరింగ్ చేసుంటే, సురేశ్ సిద్ధంగా ఉంచిన కిరాయిమూకలకు అడ్డుగాఉన్న దళితులు బలయ్యేవారు. అదేజరిగితే వెంటనే దళితుల్ని చంద్రబాబు చంపించాడని రాష్ట్రమంతా నానాయాగీచేసి, ఆయన్ని రాజకీయంగా అడ్డుకొని, మరలా ముఖ్యమంత్రి కాకుండా, తాను ముఖ్యమంత్రి కావాలన్న కుతంత్రపు ఆలోచన జగన్ వేశారు.

జగన్ ను అతని మంత్రులు, ఎమ్మె ల్యేలను దళితులు ఇప్పటికే ఛీకొడుతున్నారు. తన సహజత్వానికి, తనధోరణికి భిన్నంగా బట్టలు చింపుకొని అతిగా వ్యవహరించి, తనగొయ్యి తానే తీసుకున్నాడు. వివేకాహత్యకేసు విచారణపై సీబీఐ గురించి మాట్లాడుతూ, మంత్రి సురేశ్ చట్టం తనపని తాను చేస్తుంది అని మాట్లాడిన మాటల్ని గుర్తుంచుకొనే, నిన్నటి యర్రగొండ పాలెం కుట్రలో అతన్నిపావుగా వాడారు అనిపిస్తోంది. సురేశ్ సంగతి.. అతను ఎవర్ని అడ్డుకుంటాడో, ఎన్నిసార్లు అడ్డుకుంటాడో కూడా చూస్తాం. ప్రభుత్వంలోని కొందరు దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు జగన్ తమవారికి చేసిన ద్రోహాన్ని ప్రశ్నిస్తున్నారనే వారికి చంద్రబాబుపై దాడి లాంటి టాస్క్ లు ఇస్తున్నారనే అనుమానం కలుగుతోంది ." అని ఆనంద్ బాబు సందేహం వ్యక్తంచేశారు.

# చంద్రబాబు దళిత బాంధవుడు.. జగన్ దళిత ద్రోహి: వర్ల రామయ్య



దళితులు తనకు బంధువులు అని చెప్పే జగన్మోహన్ రెడ్డి పెద్ద దళితవ్యతిరేకి అని, ఈ విషయం ఆయన ప్రభుత్వంలోని 5గురు దళితమంత్రులు, 28మంది దళిత శాసనసభ్యులు, వైసీపీ దళితవిభాగాలనేతలు అర్థం చేసుకోవాలని, దళితుల్ని తనపాదాల కిందవేసి తొక్కే యాలన్నఆలోచనలు మస్తిష్కంలోనింపుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. "జగన్ తాను దళితబిడ్డలకు తాను మేనమామను అనడం, దళితులకు బంధువుని అనడం అంతా పచ్చిఅబద్ధమే. అసలు దళితబాంధవుడు చంద్రబాబునాయుడు. ఎలానో నేను చెబుతాను. ధైర్యముంటే ప్రభుత్వంలోని దళితమంత్రులు తాను చెప్పినదానిపై బహిరంగ చర్చకు రావాలి. అంతేగాని రౌడీవేషాలు వేయడం, ఉచ్ఛనీచాలులేకుండా బజారు మనుషు ల్లా మాట్లాడటం కాదు.

**మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు చంద్రబాబుగారు రాష్ట్రంలోని అంటరానితనాన్ని రూపుమాపడానికి జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశారు. కమిషన్ సూచించిన 42 రికమండేషన్లను చంద్రబాబుకేబినెట్ ఆమోదించింది. ఈవిషయం జగన్ కు, ఇప్పుడున్న దళిత మంత్రులకు తెలుసా?**

చంద్రబాబునాయుడు మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ఉమ్మడిరాష్ట్రంలో అంటరానితనం ఉందని గ్రహించారు. సమాజంలో దళితులకు జరుగుతున్న అవమానాలపై సమీక్షించి, వారికి న్యాయం చేయడంకోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసిన దళిత బాంధవుడు చంద్రబాబునాయుడు. పున్నయ్యకమిషన్ సూచించిన 42 రికమండేషన్లని చంద్రబాబు కేబినెట్ ఆమోదించింది. దళితులకోసం చంద్రబాబు ప్రత్యేకంగా 28 సంక్షేమపథకాల్ని అమలుచేస్తే, వాటిని జగన్ రద్దుచేశాడు. దళితులపథకాల్ని రద్దుచేసిన జగన్ దళితబాంధవుడా..లేక వారికోసం ప్రత్యేకంగా గొప్పపథకాలు అమలుచేసిన చంద్రబాబు దళితబాంధవుడా? దీనిపై మంత్రి నాగార్జున ఏం సమాధానం చెబుతాడు? ఎస్సీఎస్టీ కమిషన్ మొదటిసారి రాష్ట్రస్థాయి లో వేసింది చంద్రబాబునాయుడు. ఎస్పీని, కలెక్టర్‌ను దళితులుప్రశ్నించే హక్కుని కల్పించింది చంద్రబాబు. ప్రతిశు క్రవారం స్థానిక సబ్ ఇన్స్ స్పెక్టర్, స్థానిక ఎమ్మార్వో దళితులపల్లెలకు వెళ్లి, వారికిఏమైనా సమస్యలు ఉన్నాయోమో అడిగి, ప్రభుత్వానికి నివేదిక పంపేలా చేసింది చంద్రబాబు. కాదని చెప్పగలరా? దీనిపై విషయపరిజ్ఞానం ఉన్నవైసీపీ నాయకులు ఎవరైనా బహిరంగచర్చకు రావచ్చు. చట్టాలు, జీవోలతో సహా చర్చకు టీడీపీ సిద్ధంగా ఉంది.

**ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెదక్ జిల్లాలో అతిపెద్ద దళితమేళా నిర్వహించిన ఘనుడు చంద్రబాబుగారు. స్వర్గీయ ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నప్పుడు పట్టుబట్టి అంబేద్కర్‌కు భారతరత్న ఇప్పించారు.**

ఉమ్మడిరాష్ట్రంలో ఆరోజుల్లోనే భారీఎత్తున మెదక్ జిల్లాలోని పెద్దారెడ్డిపల్లెలో దళితమేళా నిర్వ హించిన ఘనుడు చంద్రబాబు. దళితవర్గాలకు ఏంచేయాలో..ఏంచేస్తే వారు అభివృద్ధిలోకి వస్తారో చెప్పిన నాయకుడు చంద్రబాబు. ఇలాంటి పని జగన్ ఒక్కటైనా చేశాడా? తన తో ఫోటో దిగడానికివచ్చిన మంత్రి ఆదిమూలపు సురేశ్ బంధువుల్ని కూడా జగన్ దగ్గరకు రానీయలేదు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చేలా చేసింది స్వర్గీయ ఎన్టీఆర్. జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీకాదు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఉన్నప్పుడు రాజ్యాంగ నిర్మాతకు భారతరత్న ఇవ్వాల్సిందేనని పట్టు బట్టారు, సాధించారు. భారతదేశంలో మొట్ట మొదటిసారి బాబూ జగజ్జీవన్ రామ్ అదిపెద్ద కాంస్యవిగ్రహం ఏర్పాటు చేసింది తెలుగుదే శంపార్టీ. నేను చెప్పేది తప్పు అని తాగుబోతులతో మాట్లాడించడం కాదు. చంద్రబాబు సైతాన్ అనేంత ధైర్యం వచ్చిందా జూపూడి. అదే చంద్రబాబు ఊ అని ఉంటే జూపూడి ఎప్పుడో జైల్లోఉండేవాడు.

**టీడీపీలోని దళితనేతలు ఏంకావాలో చంద్రబాబుగారితో చెప్పి చేయించుకుంటారు.. ఆ స్వేచ్ఛ వైసీపీలోని దళితనేతలకు ఉందా? చంద్రబాబు దళితబాంధవుడు.. జగన్మోహన్ రెడ్డి దళితద్రోహి అని నేనునిరూపిస్తాను.. రౌడీవేషాలు వేయకుండా, దళితమంత్రులు ఎవరైనా సరే బహిరంగచర్చకు వస్తారా?**

ఒకరితర్వాత ఒకరు వంతులువేసుకొని చంద్రబాబుని అంటున్న దళిత మంత్రులుగానీ, జగన్ కానీ ఈ నాలుగేళ్లలో ఒక్క దళితబిడ్డను అయినా విదేశాలకు పంపారా? విదేశీవిద్య పథకం తీసుకొచ్చి రాష్ట్రంలోని దళితుల్ని ఉన్నతచదువులకోసం విదేశాలకు పంపిన గొప్ప వ్యక్తి చంద్రబాబు. దళితులపట్ల మీకుప్రేమ ఉంటే వైసీపీలోని దళితమంత్రులు ఒక్కరిని కూ డా ఎందుకు విదేశాలకు పంపలేదు. జగన్మోహన్ రెడ్డి ఇంట్లోకి వెళ్లే ధైర్యంలేని దళితమంత్రులు కూడా మాట్లాడతారా? మేం ఏదికావాలంటే అది చంద్రబాబు చెప్పి సాధించుకోగలం . దళితద్రోహి జగన్మోహన్ రెడ్డి అని నేను నిరూపిస్తాను. ఇద్దరురిటైర్డ్ ఐఏఎస్‌లను కూర్చోబెట్టి చర్చిద్దాం. దళిత బాంధవుడు చంద్రబాబు, దళితద్రోహి జగన్ అని నేను నిరూపిస్తాను. మీ రు నిరూపించగలరా? మీరు మంత్రులా? చదువుసంధ్యలు లేని రోడ్ సైడ్ వ్యక్తుల్లా మాట్లాడ తారా? చంద్రబాబు డాక్టర్.బి. ఆర్ అంబేద్కర్ విదేశీవిద్య అని పేరుపెడితే, అదితీసేసి జగన న్న విదేశీవిద్య అనిపెడితే, సిగ్గులేని మంత్రులు మాట్లాడారా? ఇది తప్పు అని జగన్‌కు చెప్పగలిగారా? మా చంద్రబాబుగారు ఆపనిచేస్తే మేం వద్దనేవాళ్లం. అంబేద్కర్ గొప్పా.. దళిత ద్రోహి జగన్ గొప్పా అని ప్రశ్నించారు.

**విలేకరులు అడిగినప్రశ్నలకు సమాధానంగా, రామయ్య స్పందన**

సాటిదళితుల్ని నేను అవమానించడంలేదు... మావారికి జ్ఞానబోధచేస్తున్నాను. దళిత మం త్రులకు, వైసీపీలోని దళితనేతలకు విషయపరి జ్ఞానం పెరగాలనే నేను కాస్త పరుషంగా మాట్లాడారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి నిలబడి, అతనికంటే తక్కువస్థాయిలోఉన్న మంత్రులు కాలుమీద కాలువేసుకొని కూర్చుంటే, నామనస్సు కలుక్కుమంది. అందుకే అప్పుడు నారాయణస్వామిని పదవిని వదిలేయమని చెప్పాను. విలేకరుల సమక్షంలో, ఇద్దరు రిటైర్డ్ ఐఏఎస్ లసమక్షంలో జగన్ దళితులకు చేసిన మంచి, మేలు.. చంద్రబాబు చేసిన మేలు, మంచిపై బహిరంగచర్చకు తాముసిద్ధం. న్యాయనిపుణుడు కాబట్టి, గవర్నర్ కు రాష్ట్రంలో జరిగే పరిణామాలపై, ప్రభుత్వపనితీరుపై స్పందిస్తారు అనే నమ్మకం మాకుంది." అని రామయ్య అభిప్రాయపడ్డారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రకృతితో మమేకమై జీవించే సంస్కృతికి అనుగుణంగా, సుస్థిర అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంది. 'భూమి దినోత్సవం రోజున మన గ్రహాన్ని మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్న వారందరినీ నేను అభినందిస్తున్నాను. - మోదీ, భారత ప్రధాని

# కేరళలో ఆత్మాహుతి దాడి చేస్తాం

## ప్రధానికి బెదిరింపులు సెక్యూరిటీ వివరాలు లీక్

ప్రధాని నరేంద్ర మోదీపై దాడి చేస్తామంటూ బెదిరింపు లేఖ వచ్చింది. మోదీ కేరళ పర్యటనకు వస్తే.. ఆత్మాహుతి దాడులకు పాల్పడతామని అందులో ఉంది. దీనిపై పోలీసులు అప్రమత్తమయ్యారు. లేఖపై విచారణ జరుపుతున్నారు. ఏప్రిల్? 24న కేరళలో రెండు రోజుల పాటు ప్రధాని పర్యటించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. కేరళ పర్యటనకు వస్తే ఆత్మాహుతి దాడులకు పాల్పడతామని ఓ బెదిరింపు లేఖ విడుదలైంది. ఎర్నాకులం వాసి జోసెఫ్ జాన్ నడుముత్తమిల్ పేరుతో.. కేరళ రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి ఈ లేఖ వచ్చింది. ఏప్రిల్? 24న కేరళలో రెండు రోజుల ప్రధాని పర్యటన ఉన్న నేపథ్యంలో.. ఈ లేఖ బయటకు రావడం రాష్ట్రంలో కలకలం రేపుతోంది.

లేఖపై రాష్ట్ర పోలీసులు, నిఘా సంస్థలు అప్రమత్తమయ్యాయి. లేఖ ఎక్కడి నుంచి వచ్చిందనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నాయి. వారం రోజుల క్రితం ఈ లేఖ రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చేరిందని పోలీసులు తెలిపారు. అనంతరం ఆ లేఖను పోలీసు ముఖ్య అధికారికి.. బీజేపీ నాయకులు అందించారని వెల్లడించారు. కాగా శనివారం ఉదయం ఈ విషయం



వెలుగులోకి వచ్చింది.

**ప్రధాని కేరళ పర్యటనలో భద్రతా ఉల్లంఘనలు..**

మరోవైపు, కేరళలో ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతా ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి. ప్రధాన పర్యటన నేపథ్యంలో ఏడీజీపీ ఇంటెలిజెన్స్ రూపొందించిన వీవీఐపీల భద్రత వివరాలు.. రాష్ట్ర పోలీసుల నుంచి లీక్? అయ్యాయి. సెక్యూరిటీ ఇంఛార్జ్? అధికారుల వివరాలు సైతం బయటపడ్డాయి. కేవలం జిల్లా అధికారులకు మాత్రమే అందించిన.. 49 పేజీల సమగ్రమైన వివరాలు బహిర్గతమయ్యాయి. ఘటనపై ఏడీజీపీ ఇంటెలిజెన్స్ అధికారి టీకే వినోద్ కుమార్ విచారణకు ఆదేశించారు.

## సత్యపాల్‌పై సీబీఐ చూపు!



న్యూఢిల్లీ - పుల్వామా దాడిపై అనేక అనుమానాలు వ్యక్తంచేస్తూ కేంద్రంపై ఆరోపణలు గుప్పించిన జమ్ము-కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దృష్టిపెట్టింది. కేంద్రపాలిత ప్రాంతంలో ఆరోపించిన ఆరోగ్య బీమా కుంభకోణానికి సంబంధించి 'స్పష్టత' కోసం సత్యపాల్ మాలిక్‌కు సిబిఐ సమన్లు జారీ చేసింది. ఈ కేసులో సాక్షిగా విచారణ నిమిత్తం మాలిక్‌కు సమన్లు జారీ చేసినట్లు సీబీఐ వర్గాలు తెలిపాయి. కొంతమంది చేసిన పాపాల గురించి వాస్తవాలు వెల్లడిస్తూ తాను గొంతెత్తడం వల్లనే సీబీఐ చూపు తనపై పడివుండొచ్చని సత్యపాల్ వ్యాఖ్యానించారు. అయితే, తాను రైతుబిడ్డనని, భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని ఆయన ట్వీట్ చేశారు. అక్బర్ రోడ్ గెస్ట్‌హౌస్‌లో తనను హాజరు కావలసిందిగా సీబీఐ కోరిందని ఆయన చెప్పారు. అయితే, తాను ప్రస్తుతం రాజస్థాన్ వెళ్తున్నానని, అందువల్ల 27 నుంచి 29 లోపు ఎప్పుడైనా తనను ప్రశ్నించవచ్చునని ఆయన సీబీఐకి తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## విద్వేష రాజకీయాలతో విభజనతంత్రం :మమత



కోల్‌కతా - ద్వేషపూరిత రాజకీయాలను అనుసరించడం ద్వారా దేశాన్ని విభజించడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం నాడు ధ్వజమెత్తారు. తన ప్రాణాలను ఇవ్వడానికి సిద్ధమేనని, కానీ దేశ విభజనను అనుమతించబోనని అన్నారు. నగరంలోని రెడ్ రోడ్‌లో ఈద్ నమాజ్ కోసం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, ప్రజలు ఏకం కావాలని. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మితవాద బిజెపిని ఓడించేలా చూడాలని కోరారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు కాషాయ శిబిరం ప్రయత్నిస్తోందని ఆరోపించిన బెనర్జీ, పశ్చిమ బెంగాల్‌లో ఎన్ఆర్‌సి అమలును అనుమతించబోమని అన్నారు.

## ఇద్దరు మహిళా నక్సలైట్లు హతం

బాలాఘాట్ - మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మరణించారు. వారి తలపై రూ. 28 లక్షల రివార్డుందని పోలీసు అధికారి తెలిపారు. గర్హి పోలీస్ స్టేషన్ పరిధిలోని కద్లా అటవీ ప్రాంతంలో తెల్లవారుజామున ఎదురుకాల్పులు జరిగినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) సమీర్ సౌరభ్ తెలిపారు. మరణించిన నక్సలైట్లు సునీత, ఏరియా కమిటీ సభ్యురాలు (ఏసీఎం), మావోయిస్టుల విభాగమైన భోరమ్‌దేవ్ కమిటీ కమాండర్.సరితా ఖాతియా మోచా ఏసీఎం, విస్తర్ దళంలో చురుగ్గా పని చేస్తున్నారు.

ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ.14 లక్షల రివార్డు లభించిందని అధికారి తెలిపారు. వారి నుంచి తుపాకులు, కాట్రిడ్జ్‌లు, మరికొన్ని మందుగుండు సామాగ్రి, నక్సల్ సాహిత్యం స్వాధీనం చేసుకున్నామని. ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు.

## ఇంతకుమించిన సమయం రాదు: సీఎం పదవిపై అజిత్ పవార్



పూణె- తన తదుపరి రాజకీయ ఎత్తుగడపై ఊహాగానాల మధ్య, సీనియర్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నాయకుడు అజిత్ పవార్ శుక్రవారం మాట్లాడుతూ, 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని 'ఇప్పుడు కూడా' తమ పార్టీ క్లెయిమ్ చేయగలదని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన ఆయన ఒక ఇంటర్వ్యూయర్‌తో మాట్లాడుతూ, తాను మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటానికి "100 శాతం" ఇష్టపడతానని చెప్పారు. పూణేలోని 'దిల్‌ఖులాస్ దాదా' అనే కార్యక్రమంలో సకల్ మీడియా గ్రూప్‌కు ఫ్రీ-వీలింగ్ ఇంటర్వ్యూలో పవార్ మాట్లాడుతూ, జూన్ 2022లో శివసేన నాయకత్వంపై తిరుగుబాటుకు ముందు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అసంతృప్తిగా ఉన్నారని, ఏదో ఒక విషయం విన్నానని చెప్పారు. 2004లో ఎన్‌సిపి దాని మిత్రపక్షం కాంగ్రెస్ కంటే ఎక్కువ అసెంబ్లీ స్థానాలను గెలుచుకున్నప్పుడు తన సహోద్యోగి దివంగత ఆర్ఆర్ పాటిల్ ముఖ్యమంత్రి అయ్యేవారని, అయితే ఢిల్లీ నుంచి తన పార్టీకి డిప్యూటీ సిఎం పదవి వచ్చిందని పవార్ వెల్లడించారు.

## పూంచ్ దాడి: అదుపులో 12 మంది

ఎంఐ హెలికాప్టర్, డ్రోన్లు, స్నిఫర్ డాగ్‌లతో నేరస్తుల కోసం భారీ వేటలో సేవలోకి ప్రవేశించినప్పటికీ, ఇక్కడ బటా డోరియాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఐదుగురు సైనిక సైనికుల ఘోరమైన ఆకస్మిక దాడికి సంబంధించి కనీసం 12 మందిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో ఒక సంవత్సరానికి పైగా క్రియాశీలంగా ఉన్నారని, బహుశా స్నిపర్‌ని కూడా కలిగి ఉన్నారని నమ్ముతున్న ఉగ్రవాద సమూహం గుర్తింపును నిర్ధారించడానికి అదుపులోకి తీసుకున్న వారిని భద్రతా దళాలు వివిధ స్థాయిలో ప్రయత్నిస్తున్నాయని అధికారులు తెలిపారు. దాడి జరిగిన ఒక రోజు తర్వాత, జమ్మూ కశ్మీర్ పోలీస్ డైరెక్టర్ జనరల్ దిల్బాగ్ సింగ్, అడిషనల్ డైరెక్టర్ జనరల్ పోలీస్ ముఖేష్ సింగ్, దర్యాప్తును పర్యవేక్షించేందుకు పొరుగున ఉన్న రాజౌరి జిల్లాలో క్యాంప్ చేశారు. ఇద్దరు అధికారులు కూడా ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ కేసును ఏజెన్సీ టేకోవర్ చేసే అవకాశం ఉన్నందున డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ర్యాంక్ అధికారి నేతృత్వంలోని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) బృందం కూడా హాజరైంది.

## వ్యభిచారం కేసులో భోజ్‌పురి నటి అరెస్టు

మోడళ్లను వ్యభిచారంలోకి దింపుతున్నారనే ఆరోపణలపై సుమన్ కుమారి అనే భోజ్‌పురి నటిని అరెస్టు చేసినట్లు ముంబై పోలీసులు శుక్రవారం తెలిపారు. ఆమె వలలో చిక్కుకోకుండా ముగ్గురు మహిళలను రక్షించారని ముంబై పోలీస్ క్రైమ్ బ్రాంచ్ తెలిపింది. అమ్మాయిలను (మోడల్స్) వ్యభిచారంలోకి దింపుతున్నారనే ఆరోపణలపై భోజ్‌పురి నటి సుమన్ కుమారి (24)ని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. తదుపరి విచారణ జరుగుతోందని క్రైమ్ బ్రాంచ్ తెలిపింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఈ సంవత్సరం భారతీయులకు మిలియన్ కంటే ఎక్కువ వీసాలు జారీ చేయడానికి యుఎస్ ట్రాక్‌లో ఉంది. భారతీయుల కోసం విద్యార్థి వీసాలన్నింటినీ ప్రాసెస్ చేస్తుందని నిర్ధారించుకోవడానికి జో బైడెన్ పరిపాలన ఈ వేసవిలో కట్టుబడి ఉందని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.




# ఖతార్‌లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు 73 వ జన్మదిన వేడుకలు ప్రవాసాంధ్ర ఖతార్ తెలుగుదేశం అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పెద్దఎత్తున తెలుగుదేశం కుటుంబసభ్యులందరు హాజరై కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు గొట్టిపాటి రమణయ్య మాట్లాడుతూ జగన్ అరాచక పాలనను అంతమొందించి ఎలాగైనా మన చంద్రబాబును మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చి మన రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపాలని కోరారు. ప్రధానకార్యదర్శి పొనుగుమాటి రవి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విభజన గాయాలు
మరియు లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకొనివెళుతున్న సమయంలో జగన్ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసి మరియు భావిపౌరుల బంగారు భవిషత్ నిరంతరం నిర్వీర్యం చేస్తూ పాలనా సాగిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యక్షులు మద్దిపోటి నరేష్ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులు అందరు పెద్దఎత్తున పార్టీకి సహాయ సహకారాలు అందించాలని, అధినాయకుని ఆదేశాల మేరకు పార్టీకి చేయూతనందించి పూర్వ వైభవాన్ని తీసుకునిరావాలని కోరారు . గల్ఫ్ సంఘం ఖతార్ కార్యవర్గ సభ్యుడు మలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో అనుసరించిన వ్యూహాలు సత్ఫలితాలు ఇవ్వడంతో రాబోయే ఎన్నికలలో కూడా ఇటువంటి వ్యూహాలనే ముందునించి అనుసరించి విజయం సాధించి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని చెప్పారు. కోశాదికారి విక్రమ్ సుఖవాసి , సాంఘిక ప్రసార మాధ్యమం సమన్వయకర్త గోవర్ధనరెడ్డి, ఈ కార్యక్రమ సమన్వయకర్త దాసరి రమేష్ , దండా విజయభాస్కర్ మాట్లాడుతూ మన పార్టీని తిరిగి అధికారంలోనికి తీసుకొని వచ్చి తెలుగువారి ఆత్మగౌరన్ని కాపాడాలని కోరారు. ఇప్పటికే ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ అవకాశాన్ని మనమందరూ ఉపయోగించుకొని ప్రజలందరినీ మన పార్టీవైపు తీసుకు రావడానికి తగిన వ్యూహాలు రచించాలన్నారు.
ఈ కార్యక్రమానికి పెద్దయెత్తున ముస్లిం సోదరులు పాల్గొని అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఇఫ్తార్ విందు మరియు భోజన కార్యక్రమాలు ముగించిన తరువాత దీర్ఘాయుషు చంద్రబాబు మరియు జై చంద్రబాబు నాయుడు నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు .

# చైనా 'ద్వంద్వ నీతి'!

## తైవాన్‌తో తకరారు, పాలస్తీనాకు స్నేహహస్తం



జీజింగ్ - ఒకప్పుడు అమెరికాను సామ్రాజ్యవాద దేశమని ప్రపంచమంతా అభిశంసించేది. కానీ. ఇప్పుడు అమెరికాను మించి చైనా పొరుగుదేశాల భూభాగాలను ఆక్రమించుకునే ప్రక్రియలో తలమునకలై ఉంది. భారత్, టిబెట్, ఎక్కడో సుదూరంలో ఉన్న శ్రీలంక తదితర దేశాల భూభాగాలనపైనే కాకుండా ఎప్పుడో చైనా నుంచి విడిపోయి తన మానాన తాను బతుకుతున్న తైవాన్‌పై తుపాకులు నూరుతోంది. కదిల్తే కాల్చేస్తానన్నట్లు కాదంటే యుద్ధంతో సమాధానం చెబుతానంటూ తైవాన్ తీరంలో సైనిక విన్యాసాలు, నౌకల మోహరింపులతో భయోత్పాతాన్ని సృష్టిస్తోంది. ఇక్కడే తన ద్వంద్వ నీతిని ప్రదర్శిస్తోంది. తైవాన్ విషయానికొస్తే తైవాన్ తన అంతర్భాగమేనని, చైనా-తైవాన్ ఒకే దేశమని చెబుతోంది. అదే ఇజ్రాయెల్ విషయానికొస్తే, ఇజ్రాయెల్, పాలస్తీనా రెండూ వేర్వేరు దేశాలని పల్లవిని అందుకుంటోంది. తైవాన్‌పై దండయాత్ర చేసి స్వాధీనం చేసుకోవడానికి చైనా సన్నద్ధమవుతున్నప్పటికీ, ఇతరుల కోసం అది శాంతి కర్తగా రూపుదిద్దుకునేందుకు సిద్ధంగా ఉంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి 12 పాయింట్ల ప్రణాళికను సమర్పించిన తర్వాత బీజింగ్ ఇప్పుడు ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య శాంతిని నెలకొల్పడానికి సిద్ధంగా ఉందని చెబుతోంది. చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ తన ఇజ్రాయెల్, పాలస్తీనా అథారిటీ ప్రత్యర్థులతో విడివిడిగా ఫోన్ కాల్స్ చేశారు. ఇరుపక్షాల మధ్య తీవ్రమవుతున్న సంఘర్షణపై ఆందోళన వ్యక్తం చేశారు. శాంతి చర్చలను పునఃప్రారంభించడమే పరిష్కారమన్నారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఎలి కోహెన్‌తో క్విన్ మాట్లాడుతూ, 'రాజకీయ ధైర్యాన్ని ప్రదర్శించి, శాంతి చర్చలను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని'చైనా ఇరుపక్షాలను ప్రోత్సహించింది. 'దీని కోసం సౌలభ్యాన్ని అందించడానికి చైనా సిద్ధంగా ఉం'దని ఆయన భరోసా ఇచ్చారు. క్విన్ కోహెన్‌తో మాట్లాడుతూ, పరిస్థితిని నియంత్రించడం, క్షీణించకుండా చూడడం ముఖ్యమని చెప్పారు. ప్రపంచంలోని సుదీర్ఘమైన సంఘర్షణల్లో ఒకటైన శాంతి చర్చల పునఃప్రారంభంలో జీజింగ్ 'క్రియాశీల పాత్ర' పోషించడానికి సిద్ధంగా ఉందని పాలస్తీనా విదేశాంగ మంత్రి రియాద్ అల్-మాలికీతో చెప్పారు. ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య ప్రస్తుత ఉద్రిక్తత గురించి చైనా ఆందోళన చెందుతోందని, ప్రస్తుత ప్రధాన ప్రాధాన్యత పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం, సంఘర్షణ పెరగకుండా లేదా నియంత్రించడం అవసరమని మాలికితో అన్నారు. రెండు కాల్స్‌లో క్విన్ 'రెండు-దేశాల పరిష్కారాన్ని' అమలు చేయడం ఆధారంగా శాంతి చర్చల కోసం చైనా కృషి చేస్తుందని చెప్పారు.
ఇజ్రాయెల్, పాలస్తీనా చైనా ప్రయత్నాలను స్వాగతిస్తున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా మంత్రులతో సంభాషణ సందర్భంగా మధ్యప్రాచ్య దేశాల వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి చైనా ఎల్లప్పుడూ మద్దతిస్తుందని, ఈ ప్రాంతంలో శాంతి మరియు స్థిరత్వానికి దోహదపడటం కొనసాగించడానికి సిద్ధంగా ఉందని కూడా చెప్పారు.

## సూడాన్ పోరులో 400 మందికి పైగా మృతి:యూనిసెఫ్



న్యూయార్క్ - సూడాన్ పోరులో 400 మందికి పైగా మరణించారని. 3,500 మందికి పైగా గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి బాలల విభాగం (యూనిసెఫ్) ప్రకటించింది. ఈ అంశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) కూడా ధ్రువీకరించింది. డబ్ల్యుహెచ్‌ఓ ప్రతినిధి మార్గరెట్ హారిస్ మాట్లాడుతూ, ఈ పోరులో వినాశనకరమైన రీతిలో పెద్దసంఖ్యలో ప్రాణనష్టం జరిగిందని, తమకు అందిన వివరాల ప్రకారం 413 మంది మరణించారని.3,551 మంది గాయపడ్డారని తెలిపారు. దేశంలో 20 ఆరోగ్య కేంద్రాలు పనిచేయడం ఆగిపోయాయని, మరో 12 ఆగిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. మరణించిన వారిలో కనీసం తొమ్మిది మంది చిన్నారులున్నారని ఐక్యరాజ్యసమితి బాలల సంస్థ యునిసెఫ్ తెలిపింది. 50 మందికి పైగా చిన్నారులు గాయపడ్డారని ఏజెన్సీ తెలిపింది. పిల్లల పోషకాహార లోపాలు అధికంగా గల దేశాల్లో సూడాన్ ఇప్పటికే ఒకటిగా ఉందని, పోరాటం వల్ల ప్రాణనష్టం జరగకుండా నిరోధించడం అసాధ్యమని ఐరాస ప్రతినిధి అన్నారు. ఈ పోరాటం వల్ల 40 మిలియన్ డాలర్లకు పైగా విలువైన వ్యాక్సిన్లు, ఇన్సులిన్లు కోల్డ్‌స్టోరేజిల్లో పాడైపోతాయని ఆయన హెచ్చరించారు.

## బ్రిటిష్ డెప్యూటీ రాజీనామా, ఆమోదం



లండన్ - తనకు అత్యంత సన్నిహితుడు, ఉపప్రధాని డొమినక్ రాబ్ రాజీనామా చేయడంతో బ్రిటీష్ ప్రధాని రిషి సునాక్‌కు పెద్ద ఎదురు దెబ్బ తగిలినట్లయింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో క్యాబినెట్ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు సిబ్బందిని వేధించారనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆగ్రహించిన రాబ్ శుక్రవారం రాజీనామా చేశారు. దీంతో ఖంగుతిన్న సునాక్ తప్పనిసరి పరిస్థితుల్లో ఆయన రాజీనామాను ఆమోదించాల్సి వచ్చింది. గురువారం పలువురు పౌర సేవకులు చేసిన ఆరోపణలపై స్వతంత్ర నివేదికను సునాక్‌కు అందజేశారు, దాని కాపీని ఇప్పుడు డౌనింగ్ స్ట్రీట్ విడుదల చేసింది. 49 ఏళ్ల రాబ్ రాజీనామాను ఆమోదించినప్పుడు సునాక్ తన విచారాన్ని వ్యక్తం చేశారు.

# పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రయాణాలకు వెళ్లాలనుకున్నప్పుడు వచ్చే పెద్ద సందేహం ఎక్కడికి వెళ్లాలి? ఇది నిర్ణయించుకున్న తరువాత హాస్టల్స్, హెూటల్స్‌లో మీ బసను ముందే బుక్ చేసుకోవడం ద్వారా ఎలాంటి చింతలేని ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు.



## మన లగేజీని మోసే కార్టర్‌ఎక్స్



మనం ఎంత వేగంగా గమ్యాన్ని చేరుకున్నా.. లగేజ్ దగ్గర వెయిట్ చేయడం వల్ల సమయం వృథా అవుతుంది. వేలకువేలు పోసి విమానం టికెట్ కొన్నా కూడా ఉపయోగం లేకుండాపోతుంది. ఇక, అత్యవసరమైన పని ఉంటే అంతే సంగతులు. ట్రాలీలో బరువైన లగేజ్ మోసుకెళ్లలేక ఇబ్బందిపడేవారూ ఉంటారు. ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తున్నది.. కార్టర్‌ఎక్స్. ఒక్క క్లిక్ చాలు. మన బ్యాగేజ్‌ను ఎయిర్‌పోర్ట్‌కు.. అట్నుంచి గమ్యస్థానానికి తీసుకెళ్లాల్సిన తలనొప్పి ఉండదు. ఆ బాధ్యత కార్టర్‌ఎక్స్ తీసుకుంటుంది. కార్టర్‌ఎక్స్ బెంగళూరుకు చెందిన స్టార్టప్. దీని ఫౌండర్ కమ్ సీఈవో హర్షవర్ధన్. రమ్యారెడ్డి కో-ఫౌండర్. దేశంలో ఈ తరహా సేవలు అందిస్తున్న ఏకైక డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఇదే. విమానాశ్రయం నుంచి లగేజీ నేరుగా ఇంటికి తీసుకురావడం, ఇంటినుంచి విమానాశ్రయానికి చేర్చడం ఈ స్టార్టప్ ప్రత్యేకత. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయోగాత్మకంగా సేవలు ప్రారంభించారు. త్వరలోనే కార్టర్‌ఎక్స్ సేవలను దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నాలు చేస్తున్నారు హర్షవర్ధన్. ప్రతీ బ్యాగేజ్ 32 కిలోలకు మించి ఉండకూడదు. ఎంచుకున్న సర్వీస్ ఆధారంగా ఒక్కో బుకింగ్‌కు గరిష్ఠంగా ఎనిమిది బ్యాగ్‌లకు అనుమతి ఇస్తారు. నాన్ ఎయిర్‌పోర్ట్ సేవల కోసం ప్రతి బుకింగ్‌లో ఒక పార్శిల్‌కు అనుమతి ఉంటుంది. బ్యాగుల సంఖ్య, లొకేషన్ నుంచి ఎయిర్‌పోర్ట్ మధ్య దూరం తదితర అంశాల ఆధారంగా ఛార్జీలు నిర్ణయిస్తారు. యూకేలో దుబాయ్‌లో వంటి సంస్థలు ఈ తరహా సేవలు అందిస్తున్నాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) డాటా ప్రకారం.. 2024 నాటికి భారతీయ విమానయానం, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందనీ.. బ్యాగేజ్ వ్యాపారం 8-10 శాతం పెరుగుతుందని అంచనా.

టూరిజం



## తులిప్ గార్డెన్ అందాలు అదరహో..

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ రంగురంగుల విరులు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి. ఏటా పుష్పాలు వికసించే సీజన్‌లో పర్యాటకుల సందర్శనార్థం ఈ గార్డెన్‌ను తెరుస్తుంటారు. ఈ పూదోటలో ఐదు రంగుల్లో తులిప్ పుష్పాలు దర్శనమిస్తాయి. తులిప్ పూలతోపాటే చాలా రకాల ఇతర పుష్పాలు కూడా తులిప్ గార్డెన్‌కు వచ్చే పర్యాటకులను ఆకర్షిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా నగరాల్లో తులిప్ పూల గార్డెన్‌లు ఉన్నాయి. అయితే శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ మాత్రం ఆసియా ఖండంలోనే అతిపెద్దది. ఈ గార్డెన్ విస్తీర్ణం ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 30 హెక్టార్‌లు ఉంది. ప్రతి ఏటా వసంత రుతువులో పుష్పాలు వికసిస్తుంటే ఈ గార్డెన్‌ను తెరుస్తారు. అదేవిధంగా ప్రతి ఏడాది తులిప్ ఫెస్టివల్ పేరుతో ఉత్సవాలను కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు తులిప్ ఫెస్టివల్ జరగనుంది. అంటే ఈ 20 రోజులపాటు రంగురంగుల తులిప్ పుష్పాలు, రకరకాల ఇతర పుష్పాలు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి.




## ప్రపంచంలోనే అతిచిన్న పార్కు మిల్ ఎండ్స్

పార్కు చిన్నదైనా పెద్దదైనా.. అలా కాసేపు రిలాక్స్ అవ్వడానికి పనికొచ్చేలా ఉంటే బాగుంటుంది. కానీ, అమెరికాలోని పోర్ట్ లాండ్లో ఉండే 'మిల్ ఎండ్స్' పార్కులో కూర్చోవడానికి కూడా ప్లేస్ ఉండదు. ఎందుకంటే అది ఉండేది రెండు అడుగులే కాబట్టి మిల్ ఎండ్స్ పార్కును రెండో ప్రపంచ యుద్ధం తర్వాతి రోజుల్లో కట్టారు. పోర్ట్లాండ్లో ఉద్యోగం చేస్తున్నడికె ఫాగన్ అనే కాలమిస్ట్.. ఆఫీస్ విండో నుంచి బయటకు చూసినప్పుడు అక్కడ రోడ్డుపైలైట్ పోల్ కోసం కేటాయించిన స్థలం ఖాళీగా ఉండడాన్ని గమనించాడు. ఎన్ని రోజులవుతున్నా అక్కడ పోల్ ఏర్పాటు. చేయకపోవడంతో దాన్ని పార్కుగా మార్చాలనుకున్నాడు. ఆ చిన్న ప్లేస్ లో మొక్కలు నాటి 'మిల్ ఎండ్స్ పార్క్' అని పేరు పెట్టాడు. అందులోకొన్నిపూల మొక్కలు నాటి దాన్ని జాగ్రత్తగా చూసుకునేవాడు. తను రాసే కాలమ్స్ పార్కు గురించి కూడా ప్రస్తావించేవాడు. దాంతో ఆ పార్కుని చూడడానికి చాలా మంది వచ్చేవాళ్లు. కొంతకాలానికి ఫాగన్ క్యాన్సర్ మరణించాడు. ఫాగస్ చనిపోయాక కూడా ఆ పార్కు అలానే ఉంది. ఫాగను గుర్తుగా అక్కడి వాళ్లు పార్కులో సీతాకోకచిలుకల కోసం చిన్న స్విమ్మింగ్ పూల్, డైవింగ్ బోర్డ్, ఫాగన్ పనిచేసిన బిల్డింగ్ మినియేచర్ ఏర్పాటు చేశారు. ఇది అతిచిన్న పార్కుగా గిన్నిస్ రికార్డుకెక్కింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# చిత్రం

'నా కెరీర్‌లో అనేక కమర్షియల్ చిత్రాల్లో నటించాను. గ్లామర్ తారగా పేరు తెచ్చుకున్నాను. పూర్తిస్థాయి నటన చూపించే అవకాశం కోసం నేనూ ఎదురుచూస్తున్నా. అది నాయిక ప్రధాన చిత్రాలతోనే సాధ్యం. వీలు కుదిరితే త్వరలో ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తా' - పూజా హెగ్డే





3

దర్శకుడు సుకుమార్ 'పుష్ప-3' (ది రూల్ బిగిన్స్) పేరుతో మూడో భాగానికి కూడా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.



## నా తల్లిదండ్రులు నా విషయంలో ఇంకా గర్వపడలేదు.

నటిగా ఇప్పటి వరకు ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఎన్ని అవార్డులు దక్కించుకున్నా తన తల్లిదండ్రులు తన విషయంలో ఇంకా గర్వపడలేదని చెప్పింది రష్మిక. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. "నా తల్లిదండ్రులు నా విషయంలో ఇంకా గర్వపడలేదు. ఎందుకంటే వారు మొదటి నుంచి చిత్ర పరిశ్రమకు దూరంగానే ఉన్నారు. నేనేం చేస్తున్నానో వారికి పూర్తిగా అర్థం కాలేదు. అయితే నేను అవార్డులు గెలుచుకున్నప్పుడు ఆనందిస్తుంటారు. నా పని పట్ల వారికి పూర్తి అవగాహన లేకున్నా.. నాకు కావాల్సినవన్నీ సమకూరుస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా పెంచారు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులూ ఎదుర్కొన్నారు. ఆ కష్టాలన్నీ నాకు తెలుసు. అందుకే వారు నిజంగా గర్వపడేలా చేసేందుకు నేను మరింత సాధించాల్సి ఉంది" అని పేర్కొంది రష్మిక. ఆమె ప్రస్తుతం తెలుగులో 'పుష్ప2', 'రెయిన్‌బో' చిత్రాల్లో నటిస్తోంది.



## మీనా కుమార్తె మాటలతో రజనీకాంత్ భావోద్వేగం

మీనా కుమార్తె నైనిక మాటలతో సూపర్‌స్టార్ రజనీకాంత్ భావోద్వేగానికి గురయ్యారు. మీనా ఏ 40 వేదికగా జరిగిన ఈ విషయాన్ని తెలియజేస్తూ తాజాగా ఓ వీడియో విడుదలైంది. "అమ్మా.. నువ్వు ఎంతో శ్రమించి ఈ స్థాయికి వచ్చినందుకు నేను గర్విస్తున్నాను. ఒక నటిగా నువ్వు ఎప్పుడూ కష్టపడుతూనే ఉంటావు. వర్క్‌పరంగా నటివే అయినా, ఇంటికి వచ్చాక మాత్రం అలా కాదు. ఒక అమ్మగా నన్ను ప్రతిక్షణం జాగ్రత్తగా చూసుకుంటావు. నా చిన్నప్పుడు మనమంతా ఓ మాల్‌కు వెళ్లాం. మీతో చెప్పకుండా నేను వేరే షాప్‌నకు వెళ్లిపోయి చాక్లెట్స్ తింటూ కూర్చొన్నాను. చాలాసేపటి తర్వాత నువ్వు అక్కడికి వచ్చి నాపై కేకలు వేశావు." అని నైనిక మాట్లాడిన ఓ వీడియోను స్టేజ్‌పై ప్లే చేయగా అక్కడే ఉన్న రజనీకాంత్‌తోపాటు ఇతర సెలబ్రిటీలు భావోద్వేగానికి గురయ్యారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## స్టోక్స్‌కు మళ్లీ గాయం.. మరో వారం దూరం

బెన్ స్టోక్స్‌ను సీఎస్‌కే రూ. 16.25 కోట్లను వెచ్చించి కొనుగోలు చేసింది. అయితే, బెన్‌స్టోక్స్ మాత్రం కేవలం రెండింట్లోనే ఆడటం గమనార్హం. గాయాల కారణంగా డగౌట్‌కే పరిమితమయ్యాడు. తాజాగా హైదరాబాద్‌తో మ్యాచ్‌లోనైనా ఆడతాడని భావిస్తే.. అతడిని మేనేజ్‌మెంట్ పక్కన పెట్టేసింది. నెట్స్‌లో బెన్ ప్రాక్టీస్ చేసినా అవకాశం కల్పించకపోవడంపై అభిమానుల్లో సందేహం నెలకొంది. దీంతో బెన్‌స్టోక్స్ గైర్హాజరీపై సీఎస్‌కే ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వివరణ ఇచ్చాడు. గాయం తిరగబెట్టడంతో సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో ఆడలేదని, అలాగే మరో వారం రోజులపాటు అందుబాటులో ఉండటం కష్టమేనని పేర్కొన్నాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| బెంగళూరు x రాజస్థాన్ | కోల్‌కతా x చెన్నై |
| బెంగళూరు- మ.3.30 | కోల్‌కతా- రా.7.30 |

## రిటైర్మెంట్‌పై బిగ్ హింట్ ఇచ్చిన ధోనీ.. ఆ మ్యాచ్‌తోనే గుడ్‌బై!



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తన రిటైర్మెంట్‌పై కీలక అప్‌డేట్ ఇచ్చాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ విజయానంతరం మాట్లాడిన ధోనీ.. ఇదే తనకు చివరి సీజన్ అని పరోక్షంగా స్పష్టం చేశాడు. తన కెరీర్ చివరి దశలో ఉందన్న ధోనీ.. పూర్తిగా ఆస్వాదించాల్సిన అవసరం ఉందని చెప్పాడు. 'నేనేం చెప్పినా.. చేసినా, నా కెరీర్ చివరి దశలో ఉంది. దాన్ని ఆస్వాదించడం చాలా ముఖ్యం. చెన్నైలో ఆడటం చాలా బాగుంది. ఇక్కడి అభిమానులు ఎంతో ప్రేమను, ఆప్యాయతలను అందిస్తున్నారు. నా మాటలు వినేందుకు ఎప్పుడూ మైదానంలో ఆఖరి వరకు వేచి చూస్తారు. బ్యాటింగ్ చేయడానికి నాకు ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. ఈ విషయంపై నేనేం ఫిర్యాదు చేయడం లేదు. వయసు పెరిగితే అనుభవం వస్తుంది. నా వయసు కూడా పైబడింది. ఈ విషయం చెప్పేందుకు నేను ఏ మాత్రం సిగ్గుపడను.'అని ధోనీ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలతో మరోసారి ధోనీ రిటైర్మెంట్‌పై చర్చ ఊపందుకుంది. ఈ సీజన్‌తోనే ధోనీ ఆటకు వీడ్కోలు పలుకుతాడనే విషయం స్పష్టమైందని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీసీసీఐ కూడా ఐపీఎల్ 2023 ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను ధోనీ వీడ్కోలుకు అనుగుణంగానే సిద్ధం చేయడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.

చైతన్యరథం

# చంద్రబాబు పై దాడి హేయమైన చర్య:

## టిడిపి సీనియర్ నాయకురాలు కాట్రగడ్డ ప్రసూన



తెలుగుదేశం పార్టీ అధినేత. నారా చంద్రబాబు నాయుడు పై యర్రగొండపాలెం లో దాడికి పాల్పడటం హేయమైన చర్య అని టిడిపి సీనియర్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన పేర్కొన్నారు. ఆ సంఘటనపై ప్రసూన తీవ్రంగా స్పందించారు. భావితరాల భవిష్యత్ కు భరోసాగా వున్న చంద్రబాబు కోసం ప్రాణాలైనా అర్పించేందుకు తామంతా సిద్ధంగా వున్నామని ఆమె తెలిపారు. చంద్రబాబు కు ప్రజలలో వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుతున్నారు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టానికి విద్యా శాఖామంత్రిగా పని చేసిన వ్యక్తి ఒక వీధి రౌడీ లాగా ప్రవర్తించటం దేనికి సంకేతం అని ఆమె ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజకీయాలు దిగజారిపోయారని ఆమె విమర్శించారు. ప్రశ్నించే వారి పై దాడులు, దళితులు, మహిళలపై దౌర్జన్యాలు సృష్టి చెప్పక పోతే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆమె హెచ్చరించారు. ఒకవైపు చంద్రబాబు పర్యటనకు, మరోవైపు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటనలకు వస్తున్న ప్రజాస్పందన చూసి తట్టుకోలేక, వాటిని అడ్డుకునేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది అని ఆమె ఆరోపించారు. తెలంగాణ సమాజం మొత్తం ఈ దుశ్చర్యలను ఖండిస్తుందని చెప్పారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రూపొందించిన ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి స్వీయ రాజ్యాంగంలో ప్రజాకంటకంగా వ్యవహరించే వారికి రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు.

# మతసామరస్యానికి,త్యాగానికి ప్రతీక రంజాన్ పండుగ



రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో ఈద్గా దగ్గర జరిగిన ముస్లిం సోదరుల సామూహిక ప్రార్థన అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులకు ఫోన్ ద్వారా రావుల.చంద్రశేఖర్ రెడ్డి గారు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందిమల్ల అశోక్, వెంకటయ్య యాదవ్.ఎ. రవి, యాదవ్, నందిమల్ల. రమేష్, ఆవుల శ్రీను, ఎం.బాలు నాయుడు.కొత్త.గొల్ల శంకర్, అనిల్, మురళి పాల్గొన్నారు.



# ఇంటింటి తెలుగుదేశం

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మొంబజిపేట్ తండా గ్రామంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఎల్లారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముడిగామ మహేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీ రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు గారి నాయకత్వంలో ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది పెన్షన్లు పేద పిల్లలకు సైకిళ్లు జన్మభూమి కార్యక్రమంలో మొక్కలు నాటడం మరుగుదొడ్ల నిర్మాణం రోడ్ల నిర్మాణం వంటి మంచి మంచి కార్యక్రమాలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అలాగే తెలంగాణలోకాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి అధ్యక్షతన భవిష్యత్ తరాలకు రాజకీయ బాట వేస్తూ మళ్లీ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ అధికారంలోకి తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నాం అని వివరించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ సర్దార్ రాజు గణేష్ రాకేష్ వేణు సాగర్ అన్న వసంత్ మహేష్ విఠల్ నాందే అరుణ్ అఖిల్ అనిల్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఇంటింటికి తెలుగుదేశం



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య అధ్వర్యంలో కరీంనగర్ లోని 5.వ డివిజన్ లో ఎస్.కె. నసీర్. ఎస్.కె.సమీర్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఎస్.కె. నసీర్ గారు ఎగరవేసినారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతు కరీంనగర్‌లో వాడ వాడలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయుటయె పార్టీ లక్షమని దీని కొరకు అందరం కలసి కట్టుగా కృషి చేద్దామని.52.వ డివిజన్ లో ఎస్.కె. నసీర్. ఎస్.కె.సమీర్ లు కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేద్దామని ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తిసుకు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చెద్దామని అన్నారు ఈకార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ముఖ్యనాయకులు. కళ్యాడపు ఆగయ్య. రొడ్డ శ్రీధర్. రొడ్డ శ్రీనివాస్. తీగట్ల రమేష్ కుమార్.ఎస్. రాజేశం. ఎస్.కె.నసీర్. ఎస్.కె.సమీర్. ఎర్రోజు హాయగ్రీవచారి. సాయి ల్ల రాజమల్లయ్య. మిట్టపెల్లి శ్రీ నివాస్. మేకల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

**చైతన్యరథం**
**తెలంగాణ ఎడిషన్**

**చైతన్యరథం డిజిటల్ ఎడిషన్ పాఠకులకు ధన్యవాదములు. మీ అందరి ఆదరాభిమానాలతో చైతన్య రథం పత్రికను మరింత విస్తృత పరచాలని నిర్ణయించటం జరిగింది. దానిలో భాగంగా ఈనెల 24 వ తేదీ నుంచి ప్రత్యేకంగా తెలంగాణ ఎడిషన్ వెలువడనున్నది. మీరు చేసే కార్యక్రమాలను, ఫోటో తో సహా ఈ క్రింది మెయిల్ ఐడి కి పంపిన పక్షంలో వాటిని చైతన్యరథం పత్రికలో ప్రచురించటం జరుగుతుంది. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి**
**crnews.tdp@gmail.com**